తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP



## తెలంగాణలో ముగ్గురు ఐఏఎస్ బదిలీ

హైదరాబాద్,మార్చి14: తెలంగాణ రాష్ట్రంలో ముగ్గురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం ఉదయం ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురిలో ఇద్దరు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు రాగా.. ఒకరిని బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రెటరీగా శివలింగయ్య నియమితులయ్యారు. గతంలో జనగామ కలెక్టర్‌గా ఉన్న ఆయన బదిలీలో భాగంగా జీఏడిలో రిపోర్ట్ చేశారు. అలాగే వరంగల్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తనాజీని వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యారు. వీరితో పాటు బీసీవెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్‌గా ఉన్న మల్లయ్య బట్టు.. తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీఎస్ఈడబ్ల్యూఐడీసీ) ఎండీగా నియమితులయ్యారు.



# దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి

## మోడీ వల్లనే ఇదిసాధ్యం అయ్యింది
## బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్

హైదరాబాద్,మార్చి14: దేశాన్ని అన్ని రంగాల్లో మోదీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ప్రపంచ దేశాలన్నీ మోదీకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయని బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. దేశానికి మోడీ పాలనే శరణ్యమని అన్నారు. ప్రపంచ దేశాలు కూడా మోడీ నాయకత్వంపై నమ్మకంతో ఉన్నాయని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మన్సూరాబాద్-బండ్లగూడ రోడ్డులోని మహవీర్ హరిణ వనస్థలి పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం నిర్వహించారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలవాలని వాకర్స్‌ను కోరారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. మ-రోసారి మోదీ ప్రభుత్వమే రావాలని దేశమంతా కోరుకుంటుందని, రాష్ట్రంలోనూ మెజారిటీ సీట్లు బీజేపీయే గెలుచుకోబోతుందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి

### ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం నుంచి ఆత్రం సక్కు
### మరో రెండు ఎంపీ స్థానాలు ప్రకటించిన బీఆర్ఎస్

హైదరాబాద్,మార్చి14: పార్లమెంట్ ఎన్నికలకు పోటీ చేసే మరో ఇద్దరు అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. తాజాగా.. మల్కాజిగిరి, ఆదిలాబాద్ ఎంపీ స్థానాలను అభ్యర్థులను వెల్లడించారు. మల్కాజిగిరి పార్లమెంటు స్థానానికి రాగిడి లక్ష్మారెడ్డి పేరును ఖరారు చేయగా.. ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం నుంచి ఆత్రం సక్కు పేరును గులాబీ బీస్ ప్రకటించారు. ముఖ్య నేతలతో జరిపిన చర్చల అనంతరం అభ్యర్థులను ప్రకటించారు.తాజాగా ఇద్దరు అభ్యర్థుల ప్రకటనతో బీఆర్ఎస్ ఎంపీ

మిగతా 2లో..

# తెలంగాణకు ప్రధాని మోదీ రాక

## నేడు మల్కాజిగిరిలో రోడ్ షో..
## మల్కాజిగిరి నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం



హైదరాబాద్,మార్చి14: హైదరాబాద్ వేదికగా ప్రధాని నరేంద్రమోదీ లోక్ సభ ఎన్నికలకు శంఖారావాన్ని పూరించనున్నారు. రేపో మాపో ఎన్నికల్ షెడ్యూల్ విడుదల కానుందన్న సంకేతాల నేపథ్యంలో.. మల్కాజ్ గిరిలో శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ రోడ్ షో నిర్వహించనున్నారు. మల్కాజ్ గిరి నియోజకవర్గం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. లోక్ సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించి.. మ-రోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోన్న బీజేపీ.. హైదరాబాద్ లో మల్కాజ్ గిరి స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సికింద్రాబాద్ సిట్టింగ్ స్థానం సహా

మిగతా 2లో..

## నేడు ప్రభుత్వ ఇఫ్తార్ విందు

### ఎల్‌బి స్టేడియంలో భారీగా ఏర్పాట్లు

హైదరాబాద్,మార్చి14: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఈ నెల 15న తొలి శుక్రవారం నాడు నగరంలోని ఎల్బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇవ్వనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. నిర్వహణ ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఇఫ్తార్ విందులో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులంతా

మిగతా 2లో..

## భూదాన్ భూముల అక్రమాలపై ప్రభుత్వం కొరడా

### మైహోమ్, కీర్తి సిమెంట్స్ కు నోటీసులు జారీ

హైదరాబాద్,మార్చి14: భూదాన్ భూముల్లో అక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం కొరడా ఝులిపించింది. భూదాన్ భూములు ఆక్రమించిన వారికి కాంగ్రెస్ సర్కార్ షాక్ ఇచ్చింది. మైహోమ్ సహా మరో నలుగురికి నోటీసులు జారీ చేసింది. ఆక్రమిత 150 ఎకరాల భూదాన్ భూములు ఖాళీ చేయాలంటూ.. భూదాన్ చట్టం సెక్షన్ 24%ూ% ప్రకారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది ప్రభుత్వం. ఈ భూముల్లో పదేళ్లుగా మైహోమ్ సంస్థ భారీ నిర్మాణాలు చేపట్టింది. భూదాన్ భూముల్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేతకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. హుజూర్ నగర్ మెళ్ల చెరువు గ్రామ పంచాయితీ పరిధిలో భూదాన్ భూమి

మిగతా 2లో..



## మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థుల జాబితా 11కి చేరింది. ఇంకా 6 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ ప్రకటించాల్సి ఉంది. కాగా, తొలి జాబితాలో బీఆర్ఎస్.. ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్) స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి (ఎస్సీ రిజర్వ్) స్థానం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మహబూబ్ నగర్-మన్నె శ్రీనివాస్ రెడ్డిలను ఖరారు చేసింది. అటు.. చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్ నుంచి కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు అవకాశం ఇచ్చారు.

# తెలంగాణకు ప్రధాని మోదీ రాక

మొదటిపేజీ తరువాయి..

మల్కాజ్ గిరి, చేవెళ్ల, హైదరాబాద్ స్థానాలపై ఫోకస్ పెట్టింది కమలదళం. వరుసగా జాతీయ నేతలు తెలంగాణకు క్యూ కడుతున్నారు. రెండ్రోజుల క్రితం హోంమంత్రి అమిత్ షా నగరంలో పర్యటించగా.. 10 రోజుల వ్యవధిలోనే ప్రధాని మోదీ రెండవసారి రాష్ట్రానికి వస్తుండటం గమనార్హం. నగర శివార్లలోని పటాన్ చెరులో జరిగిన బహిరంగ సభలో మోదీ ఇటీవలే పాల్గొన్న విషయం తెలిసిందే.

లోక్ సభ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ.. నగర ఓటర్లను ఆకట్టుకునేందుకు రోడ్ షో లు నిర్వహిస్తోంది. శుక్రవారం మల్కాజ్ గిరిలో సుమారు 5 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించనుంది. ఈ రోడ్ షో లో ప్రధాని నరేంద్రమోదీ పదేళ్లలో జరిగిన పాలన, కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలు, సాధించిన విజయాలు, చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ లో పోలీసులు ఆంక్షలు విధించారు. మార్చి 15న మల్కాజ్ గిరిలో జరగనున్న సభలో ప్రధాని పాల్గొననున్నారు. మీర్జాల్ గూడ నుంచి మల్కాజ్ గిరి క్రాస్ రోడ్డు వరకూ 5 కిలోమీటర్ల మేర పారా



గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్ డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ మైక్రో ఎయిర్ క్రాఫ్ట్ లను ఎగురవేసేందుకు అనుమతి లేదని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆదేశించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 188, 121, 121(ఏ), 287, 336, 337, 338 కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు ప్రభుత్వ ఇఫ్తార్ విందు

మొదటిపేజీ తరువాయి..

పాల్గొంటారని షబ్బీర్ అలీ తెలిపారు. ఆహ్వానితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. స్టేడియంలో నమాజ్ చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఇఫ్తార్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ భోజన సదుపాయాలు అందుబాటులో ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదు-పాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం, ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు, నగర అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బిసి), తెలంగాణ స మావేశం

**హైదరాబాద్,మార్చి14:** 40వ త్రైమాసికం గత డిసెంబ రు తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంకుల పనితీరును సమీ క్షించడానికి గురువారం (14న) సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశానికి ప్లానింగ్, ఎనర్జీ, తెలంగాణ రాష్ట్రం సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆపరేషన్, హ్యాండ్లూమ్స్ %డ% టెక్స్‌టైల్స్, తెలంగాణ రాష్ట్రం, కె రామకృష్ణారావు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థిక),ప్రభుత్వం తెలంగాణకు చెందిన రాజేష్ కుమార్, సిజిఎం ఎస్ బి ఐ హైదరాబాద్ సర్కిల్, జగదీష్ కుమార్ టి డిజిఎం ఎఫ్ ఐ డి డి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిటి ఉష నాబార్డ్ జిఎం, దేబాశిష్ మిత్ర, జిఎం ఎస్ బి ఐ %డ% కన్వీనర్, ఎస్ ఎల్ బి సి, ప్రభుత్వ రంగ బ్యాంకుల నుండి అధికారులు. ప్రైవేట్ రంగ బ్యాంకులు. ఆర్ఆర్ బి లు, తెలంగాణ ప్రభుత్వ లైన్ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 మొదటి మూడు త్రైమాసికాలలో తె లంగాణ లోని బ్యాంకుల పని తీరును ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ ఈ క్రింది విధంగా అందించారు

ఎఫ్ వై 23-24లో ఇప్పటి వర కు బ్యాంకుల మొత్తం డిపాజి ట్లు రూ.72,795 కోట్లు పెరి గాయి. మొత్తం డిపాజిట్లు రూ.7,55,800.60 కోట్లుగా ఉ న్నాయి.బ్యాంకుల మొత్తం అడ్వాన్సులు రూ. 1,40,293 కోట్లు, అన్ని బ్యాంకుల అడ్వా న్సులు రూ. 9,54,189.83 కోట్లు.సిడి నిష్పత్తి 100 శాతం పైన కొనసాగుతోంది. త్రైమాసి కంలో ఇది 124.22% నుండి 126.25కి పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ 3 త్రై మాసికాలలో, బ్యాంకులు వార్షిక లక్ష్యాలలో 67.41% సా ధించడం ద్వారా రూ.49, 501 కోట్ల స్వల్పకాలిక ఉత్పత్తి రు ణాలను పంపిణీ చేశాయి. బ్యాంకులు అగ్రికి ఇన్వెస్ట్‌మెంట్ క్రెడిట్‌గా రూ.37,769 కోట్లు అందించాయి. మిత్రపక్షం, అగ్రి. ఇన్ఫ్రా, అగ్రి. 96.04% లక్ష్యాల ను సాధించే అనుబంధ కార్యకలాపాలు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు ప్రాధాన్యతా రంగం కింద రూ. 624 కోట్ల విద్యా రుణాలు, రూ. 2890 కోట్ల గృహ రుణాలు పంపిణీ చేశాయి. బ్యాంకులు రూ.85799.65 కోట్లను సూక్ష్మ, చిన్న %డ% మధ్య తరహా పరిశ్ర మల (ఎం ఎస్ ఎం ఈ) విభా గానికి పంపిణీ చేశాయి, 157% లక్ష్యాలను సాధించాయి.ప్రధాన్ మంత్రి ముద్రా యోజన పథకం కింద, బ్యాంకులు రూ.7895 కోట్లను మంజూరు చేసి వార్షిక లక్ష్యాలలో 74% సాధించాయి. బ్యాంకులు కలిసి రూ. 1,79, 614.11 కోట్లు ప్రాధాన్యతా రంగం కింద రుణగ్రహీతల యొక్క వివిధ విభాగాలకు, 96.92% లక్ష్యాలను సాధించి నట్లు నమోదు చేసింది.




### ఫైనాన్షియల్ ఇంక్లూజన్ ముందు

రాష్ట్రంలో 3 బ్యాంకు లేని గ్రామీణ కేంద్రాలు ఉన్నాయని ఆర్థిక సేవల విభాగం సూచిం చింది. వీటిలో, 1 యుఆర్ సి బ్యాంక్ ద్వారా కవర్ చేయ బడింది. ఇతర 2కి సంబంధిం చి, డిఎఫ్ ఎస్ తో తీసుకున్న ప్పటి నుండి. ఈ సమావేశం లోనే దీనికి సంబంధించిన ఎ జెండాను సమర్పించనున్నారు. రాష్ట్రంలోని బ్యాంకులు తమ పుస్తకాల్లో 116.72 లక్షల పిఎం జెడివై ఖాతాలను కలిగి ఉన్నా యి. 94.75 లక్షలు అంటే 81.21% పిఎం జెడివై ఖాతాలు ఆధార్‌తో సీడ్ చేయబడ్డాయి. 85.83 లక్షలకు అంటే 73. 54% పిఎం జెడివై ఖాతాలకు రూపే కార్డులు జారీ చేయ బ డ్డాయి. సామాజిక భద్రతా పథకాల విషయానికొస్తే, బ్యాం కులు ప్రధాన్ మంత్రి సురక్ష భీమా యోజన (పిఎం ఎస్ బి వై) కింద 147.50 లక్షల మంది కస్టమర్‌లను, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎం జెజెవై) కింద 62.24 లక్షల మంది కస్టమర్‌లను కవర్ చేశాయి. అటల్ పెన్షన్ యోజన పథకం కోసం 18.57 లక్షల మంది వినియోగదారులు సబ్‌స్క్రయిబ్ చేసుకున్నారు. ఆత్మ నిర్భర్ భారత్ అభయన్ కింద: పిఎం స్వానిధి ట్రాంచ్ 1 కింద, బ్యాంకులు 4,13,473 దరఖాస్తులను మంజూరు చే శాయి. 4,10,382 వీధి వ్యా పారులకు రుణాలు పంపిణీ చేశాయి. 2వ విడత కింద బ్యాంకులు 2,05,147 దరఖా స్తులను మంజూరు చేశాయి. 2,00,453 వీధి వ్యాపారులకు రుణాలు పంపిణీ చేశాయి. 3వ విడత కింద బ్యాంకులు 42, 7 61 దరఖాస్తులను మంజూరు చేయగా 41,823 పంపిణీ చేశా యి. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.1875 కోట్ల సంచిత లక్ష్యానికి వ్యతిరేకంగా బ్యాంకులు రూ.1903 కోట్లు మంజూరు చేశాయి. ఈ సంద ర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యవ సాయం, అనుబంధ కార్యకలాపాలపై మరింత దృష్టి పె ట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్య తలు, లక్ష్యాలను సాధించ డంలో బ్యాంకుల మద్దతును కోరింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వివిధ లక్ష్యాలను సాధించడంలో బ్యాంకుల ప్రయత్నాలను ప్రశం సిస్తూ, ఈ ఖాతాలలో ఎన్ పి ఎలు చాలా తక్కువగా ఉన్నం దున, స్వయం సహాయక బృం దాలపై కూడా ఎక్కువ దృష్టి పెట్టడంలో బ్యాంకుల మద్దతు ను కోరారు. ఇంకా, మరిన్ని మైక్రో ఎంటర్‌ప్రైజెస్ క్రెడిట్ లింక్ చేయబడాలని, ఇది దృష్టాంతంలో గణనీయమైన మార్పును తీసుకువస్తుందని ఆయన తెలియజేశారు. ప్రాధా న్యతా రంగ రుణాల దృక్కోణంలో, బలహీన వర్గాలకు వ్యవసాయం, గృహనిర్మాణం, విద్యా రుణాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రాధాన్యతా రంగ రు ణాలలో బ్యాంకులు మరింత బహిర్గతం చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర సామాజిక అభివృద్ధిలో భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసర మైన అన్ని సహాయ సహకారా లు బ్యాంకులకు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 202 3-24 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో బ్యాంకులు వివి ధ పరామితులలో అవశేష ల క్ష్యాలను సాధించాలనే తన కో రికను ఆయన చివరకు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలం గాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థిక శాఖ) కె రామ కృష్ణారావు, ఐఎఎస్, నాబార్డ్ జిఎం పిటి ఉష, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం టి జగ దీష్ కుమార్ కూడా మాట్లా డా రు. ఎస్ ఎల్ బి సి తెలంగాణ జనరల్ మేనేజర్ %డ% కన్వీనర్ శ్రీ దేబాశిష్ మిత్రా ధన్యవాదాలతో సమావేశం ముగిసింది.

## భూదాన్ భూముల అక్రమాలపై ప్రభుత్వం కొరడా

మొదటిపేజీ తరువాయి..

ఆక్రమించుకుని సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. 113 ఎకరాలు మై హోమ్, 18 ఎకరాలు కీర్తి సిమెంట్స్, 21.5 ఎకరాలు కీర్తి సిమెంట్ ఎండి పేరుతో పాటు.. మరో ఇద్దరు రైతుల పేరుమీద 3 ఎకరాలు ఆక్రమణకు గురైందని నోటీసులు జారీ చేశారు. దీనిపై ఈనెల 16న %జజూూ% కు హాజరు కావాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సర్వే నెంబర్ 1057లోని 160 ఎకరాల్లో.. 150 ఎకరాల భూదాన్ భూములు ఆక్రమణ గురైనట్లు ప్రభుత్వం గుర్తించింది.అక్రమంగా భూకబ్జా చేసి నిర్మించిన సిమెంట్ పరిశ్రమలకు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నోటీసులు పంపారు. భూదాన్ ఉద్యమంలో సేకరించిన భూములను అక్రమంగా కబ్జా చేసినట్లు గుర్తించారు. మై హోమ్ సిమెంట్ పరిశ్రమకు నోటీసులు జారీ చేశారు. అక్రమంగా ఆక్రమించిన 150 ఎకరాల భూదాన్ భూములను ఖాళీ చేయాలని షోకాజ్ నోటీసులు పంపారు. మైహోమ్ సహా మరో నలుగురికి రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నోటీసులు జారీ చేశారు. గత పదేళ్లుగా మేళ్లచెరువు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1057లో 150 ఎకరాల భూదాన్ భూమి అక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ఇందులో ఉన్న 113 ఎకరాల భూదాన్ భూమిని మైహోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ, కీర్తి సిమెంట్ ఫ్యాక్టరీ 18.20 ఎకరాలు, మరో ఇద్దరు రైతులు 3.19 ఎకరాల భూమిని కబ్జా చేశారు. ఈ నలుగురికీ భూదాన్ గ్రామ్ దాన్ చట్టం సెక్షన్ 24ఏ ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు వివరణ ఇవ్వాల్సిందిగా ఈ నెల 16న సీసీఎల్ఏ కార్యాలయంలో హాజరు కావాల్సిందిగా ఆదేశించారు.



## డివిజన్ అభివృద్దే మా ప్రధాన

# ధ్యేయంగా పనిచేస్తాం: రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,మార్చ్14(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లో నూతనంగా వేసిన సీసీ. రోడ్లను పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్ లో నూతనంగా చేపట్టి పూర్తి చేసిన అంతర్గత సీసీ.రోడ్లను లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్ స్థానిక నాయకుల పిలుపు మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లింగంపల్లి విలేజ్ లో సీసీ రోడ్లను పర్యవేక్షించారు. అనంతరం లింగంపల్లి విలేజ్ ప్రజల సౌకర్యార్థం లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ ప్రెసిడెంట్ రవి యాదవ్ సొంత నిధులతో ఏర్పాటుచేసిన బోరింగ్ ను కార్పొరేటర్ ముఖ్య అతిధులుగా హాజరై బోరింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...లింగంపల్లి విలేజ్ లో 90 శాతం సీసీ. రోడ్లు పూర్తయ్యాయని మిగిలిన కొన్నిచోట్ల నూతన సీసీ. రోడ్డు పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వేసిన ప్రతి రోడ్డును నాణ్యతాయుతంగా ఉన్నాయా లేదా అని అధికారులను పరిశీలించాలని ఆదేశించారు. లింగంపల్లి విలేజ్ లో మౌలిక వసతులలో భాగంగా అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు.అనంతరం బస్తీ దవాఖాన లో రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. పరిశీలనలో భాగంగా డాక్టర్ల ను రోగులకు సరైన విధానం లో కావలసిన మందులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖాన కు వచ్చిన పేషెంట్లను పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకుని, బస్తీ దవాఖాన సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, సీనియర్ నాయకులు రాంచందర్, అశోక్, అజీమ్, సుభాష్, విష్ణు వర్ధన్ రెడ్డి,కే రవి,బుయ్య మల్లేష్ గౌడ్, యాదగిరి,రాజారెడ్డి,రాకేష్ దేవులపల్లి, సాయి, హరీష్, విజయ్, సురేష్,రాజు,రేవంత్, మనోజ్, ప్రశాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మూత్రపిండాల ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరి

– అపోలో హెల్త్ %ం% లైఫ్ స్టైల్ లిమిటెడ్ సీఈవో శ్రీరామ్ అయ్యర్

– మలేషియన్ టౌన్‌షిప్‌లో మాస్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్






**శేరిలింగంపల్ల, మార్చి14 (ప్రజాజ్యోతి):** మూత్రపిండాల ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరని అపోలో హెల్త్ %ం% లైఫ్ స్టైల్ లిమిటెడ్ సీఈవో శ్రీరామ్ అయ్యర్ తెలిపారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అపోలో హెల్త్ %ం% లైఫ్‌స్టైల్ లిమిటెడ్ (ఏహెచ్ఎల్ఎల్) అనుబంధ సంస్థ అపోలో డయాలసిస్ క్లినిక్‌లు కూకట్‌పల్లిలోని మలేషియన్ టౌన్‌షిప్‌లో గురువారం నిర్వహించిన మాస్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచితంగా స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో అనేక మంది బ్లడ్ సీరమ్ క్రియేటినిన్ పరీక్షలు చేయించుకున్నారు. అపోలో డయాలసిస్ క్లినిక్‌లు దేశంలోని వందకు పైగా ప్రదేశాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించింది. నెఫ్రాలజిస్ట్ చర్చలు, వాకథాన్‌లతో సహా అనేక ఇతర కార్యకలాపాలు నిర్వహించారు. ఈ క్యాంపుల్లో రెండు లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అపోలో హెల్త్ %ం% లైఫ్ స్టైల్ లిమిటెడ్ సీఈవో శ్రీరామ్ అయ్యర్ మాట్లాడుతూ మూత్రపిండాల వ్యాధుల సంరక్షణపై దృష్టి సారించాలన్నారు. అపోలో డయాలసిస్ 130 పైగా క్లినిక్‌లతో మూత్రపిండాల సమస్యలకు అత్యుత్తమ కేర్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన నెఫ్రాలజిస్టులు, నిపుణులైన సాంకేతిక నిపుణులు అపోలో సొంతమన్నారు. ఈ సందర్భంగా అపోలో డయాలసిస్ క్లినిక్‌లు సీవోవో సుధాకర రావు మాట్లాడుతూ మూత్రపిండాల వైఫల్యం ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య అన్నారు. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో అకాల మరణానికి ఇది కారణం కాకూడదన్నారు.ఈ సందర్భంగా అపోలో డయాలసిస్ క్లినిక్‌లు నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యక్తులు, సంఘాలు, విధాన రూపకర్తలకు సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించడం ప్రపంచ కిడ్నీ దినోత్సవం లక్ష్యమన్నారు. ఆరోగ్యకర జీవన విధానం, వ్యాయామం, సమతుల్య ఆహారం వంటి ప్రోత్సహించడం ద్వారా మూత్రపిండాల సమస్యలను తగ్గించవచ్చన్నారు. ఇది ఆరోగ్యాన్ని మె-రుగుపరుస్తుందన్నారు. ఎండ్-స్టేజ్లో ఉన్న వారికి సమగ్ర సంరక్షణ అవసరమన్నారు. సమయానుకూల స్పందనతో మూత్రపిండాల పనితీరు మరింత క్షీణించకుండా నిరోధించవచ్చని చెప్పారు. హెమోడయాలసిస్ లేదా పెరిటోనియల్ డయాలసిస్ వంటి నిరంతర చికిత్సలను అందించడంలో బాగా అమర్చిన డయాలసిస్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కేర్ డెలివరీలో ప్రాంప్ట్‌నెస్, సమగ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా చివరి దశ మూత్రపిండ వ్యాధితో ఉన్న వ్యక్తుల జీవన నాణ్యతను, ఫలితాలను మెరుగుపరచగలమని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ భవన్‌గా ఉన్నా

# స్థలాన్ని కబ్జా చేయడం దుర్మార్గమైన చర్య

– కబ్జాకు ప్రయత్నిస్తున్న నాయకులపై

విరుచుకపడ్డ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్ల జాన్



**కూకట్ పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ భవన్ గా ఉన్న స్థలం మీద టిఆర్ఎస్ నాయకుల కన్ను పడి కబ్జా చేయడం దుర్మార్గపు మైన చర్యని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ అన్నారు. వివరాల్లోకి వెళితే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో దాదాపు 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ భవన్ గా ఉన్నా స్థలాన్ని స్థానిక బిఆర్ఎస్ నేతలు కబ్జా చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాను వెంటనే స్థలాన్ని పర్యవేక్షించి కబ్జా చేయడానికి ప్రయత్నించిన బిఆర్ఎస్ నాయకుల పై ఖండించి వారిపై విరుచుకుపడ్డారు. వారు ఎంతటి వారైనా విడిచి పెట్టే ప్రసక్తే లేదు అని, ఆనాటి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం కేటాయించిన స్థలాన్ని ఈరోజు బిఆర్ఎస్ స్థానిక నేతలు కబ్జా చేయడం హేయమైన చర్యఅన్నారు. ఇట్టి విషయం పై వెంటనే నేను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని గొల్ల జాను కబ్జాదారులకు హెచ్చరించారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులలో మాణ్యత ప్రమాణాలు పాటించాలి

– కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్‌పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో జరుగుతున్న నూతన డ్రైనేజీ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఎల్లమ్మబండ పరిధిలోని మొగులమ్మ కాలనీలో గతంలో నిధులు మంజూరై ఇప్పుడు నిర్మాణ పనులు జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగులమ్మ కాలనీలో గతంలో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ చిన్నగా ఉండడంతో నిత్యం నిండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలనీలో నివాసాలు పెరిగినందున ప్రజల అవసరాల దృష్ట్యా ఇప్పుడు ఒక ఫీట్ పైప్ లైన్ తో పెద్ద డ్రైనేజీ వ్యవస్థ నిర్మించేందుకు పనులు ప్రారంభించారని అన్నారు. నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబందింత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాన్, భాస్కర్, మల్లేష్, నాగరాజు, సాయిగౌడ్, కేబుల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో బిజెపిలోకి మరిన్ని చేరికలు ఉంటాయి

– మాధవరం కాంతారావు



**కూకట్ పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ఆపరేషన్ ఆకర్ష మొదలు పెట్టింది. ఇక తెలంగాణ రాష్ట్రంలోనూ బిజెపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం-బాలాజీ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బట్ట అనీల్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి భారతీ-య జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జి మాధవరం కాంతారావు సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు, అనంతరం ఆయనకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ అవలంబిస్తున్న అనేక సంస్కరణలు, వారి బలమైన నాయకత్వానికి ఆకర్షితులై పెద్ద ఎత్తున ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు బిజెపిలోకి చేరుతున్నారని, రానున్న రోజుల్లో ఈ చేరికలు మరిన్ని ఉంటాయని, అబ్ కీ బార్ 400 సౌ బార్ నినాదం సాకారం కానుందని అన్నారు. మరోసారి మోది నాయకత్వంలో భారత్ విశ్వ గురువుగా మారుతుందని ఈ సందర్భంగా కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బట్ట అనీల్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని వీడి తిరిగి బిజెపిలోకి రావడం సొంత ఇంటికి వచ్చిన్నంత ఆనందంగా ఉందని, దేశం కోసం, ధర్మం కోసం మోదీ నాయకత్వంలో పనిచస్తూ భరతమాత సేవలో తరించేందుకు బిజెపిలో చేరానని ఈ సందర్భంగా అనీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్, బిజెపి నాయకులు, షేక్ షాజహాన్, బాల నారాయణ, సంతోష్, హరి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

## – ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పైముదా



**చేవెళ్ల మార్చి 14(ప్రజా జ్యోతి)** సమాజంలో మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పైముదా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని సిపిఐ కాలనీ ఫేస్ టు లో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పైమూదా హాజరై ఎన్ఎఫ్ఐడబ్ల్యు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. సమాజంలో మహిళలంతా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నారు. జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులు వ్యక్తిగత స్వేచ్ఛ లేకుండా పోతున్నాయని స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న మహిళలకు రక్షణగా ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై లైంగిక వేధింపులు వరకట్న వేధింపులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల రక్షణ కొరకు ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను చేయాలన్నారు. సమాజంలో మహిళలు చైతన్యవంతులై సమస్యలను ధైర్యంగా ఉండి పరిష్కరించుకోవాలని మహిళలు చదువుకోవడం వల్ల సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. అదే విధంగా నేటి ప్రభుత్వాలు రాజ్యాంగం ప్రకారం 33% రిజర్వేషన్లు కూడా అమలు చేయలేకపోవడం సిగ్గుచేటని అన్నారు. అదేవిధంగా భారతదేశంలో నేటికీ 50 శాతం మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని ఒక పక్క ప్రభుత్వాలు పౌష్టికాహారం తినమని చెబుతూనే మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలను పెంచుకుంటూ పోతుందని రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు లలిత, అనురాధ, యాదమ్మ జయమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బి సుభాన్ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్, బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, షాబాద్ మండల కార్యదర్శి ఎన్ జంగయ్య, యాదగిరి, వెంకటమ్మ, సుగుణమ్మ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సన్నాహక సదస్సును జయప్రదం చేయండి

## – రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగళ్ళ ప్రవీణ్ కుమార్ మాదిగ



**చేవెళ్ల మార్చి 14(ప్రజా జ్యోతి):** ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సదస్సు విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు కాడిగళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా దండోరా ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ చివరి దశలో ఉన్నందున మొన్న వర్గీకరణ అంశం పై సుప్రీంకోర్టులో జరిగిన విషయాలను ప్రతి కార్యకర్తకు తెలియజేయాలని ఉద్దేశంతో సన్నాక సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ ఎమ్మార్పీఎస్ సన్నాహక సదస్సుకు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పాల్గొంటున్నారని తెలిపారు. సన్నాహక సదస్సు చేవెళ్ల మండల కేంద్రంలో కేజీఆర్ గార్డెన్లో సాయంత్రం 3 గంటలకు నిర్వహిస్తున్నామని కావున చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాలలో వివిధ గ్రామాలు మరియు మండలాలలోని మాదిగ మాదిగ ఉప కులాల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# డాక్టర్స్ కాలనీ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందజేసిన వి గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మార్చ్14(ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీ అభివృద్ధి కి లక్ష రూపాయల విరాళం అందజేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచి కార్పొరేటర్ గా గెలిపించిన డివిజన్ ప్రజల ఋణం తీర్చుకుంటానని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల డాక్టర్స్ కాలనీ అభివృద్ధి పనుల కోసం గంగాధర్ రెడ్డి లక్ష రూపాయలు విరాళన్ని చెక్కు రూపేణా కాలనీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి కి అందజేశాడు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే డివిజన్ పరిధిలో చాలా అభివృద్ధి పనులు చేపట్టామని,ప్రభుత్వ పరంగా రావాల్సిన నిధులను రప్పించి పనులు పూర్తి చేశామని తెలిపారు. ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ పరంగానే కాకుండా తనవంతు సాయంగా లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. నా శక్తి వంచన లేకుండా ప్రజల అభిప్రాయం మేరకు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తానని,ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని డివిజన్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బుచి రెడ్డి, సంయుక్త కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌కు రాజీనామా

## – కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నందిగామ, మార్చి 14 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు ఆంజనేయులు, శ్రీను, ప్రభాకర్, శ్రీకాంత్, పాండు, కుమార్, యాదయ్య, బుచ్చయ్య, సంజీవ, సత్తయ్య, పాండు, యాదయ్య, మల్లేష్, బండ కుమార్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ బిఆర్ఎస్‌కు రాజీనామా

## – కాంగ్రెస్ పార్టీలో చేరిక

**నందిగామ, మార్చి 14 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని ఉమ్మడి మామిడిపల్లి శ్రీనివాసులగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద్ర రెడ్డి, ఎర్రగుంట రామ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డిలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, వారికి పార్టీ కండువా తప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# రామ్ దేవ్ రావు హాస్పిటల్‌లో పంచ కిడ్నీ దినోత్సవం

## – కిడ్నీ పెషెంట్‌కు కుటుంబ సభ్యులు సహకారం చాలా అవసరం

## – వారితోనే డయలైసిస్ పేషెంట్స్ మనుగడ సాగించగలుగుతారు.. డాక్టర్ యోబు సీఈఓ




**కూకట్ పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామ్ దేవ్ రావు హాస్పిటల్ నందు వైద్యులు, రోగులు, అటెండర్లుతో కలిసి ప్రపంచ కిడ్ని దినోత్సవం జరిపారు. ఈ కిడ్నీ దినోత్సవాన్నిమెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఛాయ దేవి రామ్ దేవ్ రావు గైనిక్ హెడ్ మాంట్లాడుతూ ఈ కిడ్నీ రోగులు ముందుగా జాగ్రత్తలు తీసుకుంటే ఈ కిడ్నీ సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా డైటిషియన్ అఖిల మాట్లాడుతూ కిడ్నీ రోగులు ఎటువంటి డైట్ తీసకోవాలి అని వివరించారు. వారి టీమ్ మెంబెర్ అయిన గ్లోరి ఎవాంజలిన్, సంజన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ ప్రజెంటేషన్ చాలా ఉపయోగ కరంగా ఉంది అని పెషెంట్, పెషెంట్ కుటుంబ సభ్యులు అందరూ తెలిపారు. ఈ సంధ్భంగా నర్సింగ్ సుపరెండెంట్ మేరి మేడం మాట్లాడుతు డయాలిసిస్ రోగులు యొక్క నర్సింగ్ కేర్ ముఖ్య ఉద్యేశ్యం గురించి మాట్లాడారు. డయాలిసిస్ గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇది కూడా చాల ఉపయోగ కరంగా ఉంది అని పలువురు ప్రశంసించారు. డాక్టర్ యోబు సీఈఓ మాట్లాడుతూ కిడ్నీ పెషెంట్ కుటుంబ సభ్యులు సహకారం చాలా అవసరం అని వారి సహకారం తోనే డయలైసిస్ పేషెంట్స్ మనుగడ సాగించగలుగుతారు అని వివరించారు. ఈ కార్యక్రమం లో అఖిల డైటీష్టియన్ సిస్టర్ శోభ ఐసియు ఇచార్చి, మెడికల్ అధికారి డాక్టర్ రంగనాథ్ , డాక్టర్ లావణ్య, డాక్టర్ రాఘవేంద్ర, భగవాన్ మహావీర్ చిల్డ్రన్ సెంటర్, స్టాఫ్ అడ్మినిస్ట్రేటివ్ మెంబెర్స్, ఎబెల్, కృష్ణ, స్వప్న, పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా

# సేవాదళ్ సెక్రటరీగా గంగుల అంజలి యాదవ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 14(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం కైలాష్ హిల్స్ కు చెందిన గంగుల అంజలి యాదవ్ తెలంగాణ ప్రదేశ్ మహిళాసేవాదళ్ సెక్రటరీ గా అల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్జీ దేశాయ్ గారు నియమించినందున మరియు నల్గొండ పార్లమెంట్ ఇంఛార్జిగా తెలంగాణ ప్రదేశ్ మహిళాసేవాదళ్ మహిళా చీఫ్ భవాని త్రివేది నియమించినందున కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ప్రభావితం చేసి ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను తెలియజేసి పార్లమెంట్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దనోళ్ల సజీవ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్నూరు కాపు సంఘం

**కుత్బుల్లాపూర్ మార్చ్ 14(ప్రజా జ్యోతి )** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బూరుగు భావి హనుమంతరావు మరియు జిల్లా యు-ువజన విభాగం అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యలయం లో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటన పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , కొండ సురేఖ మురళి పటేల్ మరియు రాష్ట్ర సహచర మంత్రివర్యులు అందరికీ తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల బాంధవులు అందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతాభినందనలు తెలియజేసారు. గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్రం మునురుకాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య ఒకే కులం ఒకే సంఘం అని నినాదంతో 33 జిల్లాల్లో లోని ప్రతి గ్రామం ప్రతి పల్లెలో తిరుగుతూ మున్నూరు కాపులు అందరినీ సంఘటితం చేస్తూ మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాలపై ప్రతినిధులపై ఒత్తిడి తెస్తూ కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కారకులైనటువంటి కొండా దేవయ్య , ఎడ్ల రవి , కొత్త లక్ష్మణ్ , ఉగ్గే శ్రీనివాస్ గారికి, బండి సంజీవ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో కాపు కార్పొరేషన్ విషయాని పొందపరచి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 100 రోజుల గడవక ముందే మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిసిటీ కార్యదర్శి సాయిని శ్రీనివాస్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ గారు జగద్గిరిగుట్ట అధ్యక్షులు ఔచర్ల లక్ష్మీనారాయణ చింతల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నరేంద్ర కుమార్ పత్తి రాములు వేషాల సంపత్ , సుధాకర్ , గాదే నరసింహులు , ముకుంద రావు, ఆకుల రాజ్ కుమార్ కిరణ్ , రవి కుమార్ గారు మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ సమయపాలన కృషి




**కుత్బుల్లాపూర్ మార్చ్14(ప్రజా జ్యోతి )** విద్యార్థులు క్రమశిక్షణ సమయపాలన కృషి పట్టుదలతో ఉంటే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని రంగారెడ్డి జిల్లా మాజీ డి సి సి అధ్యక్షులు, నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మన్ శ్రీ కె.యం. ప్రతాప్ అన్నారు. బుధవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకునే వరకు పట్టుదలతో చదవాలని అన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులచే నిర్వహింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సురంగల్ గ్రామంలో ఘనంగా కట్టమైసమ్మ ఆలయ వార్షికోత్సవం



**మొయినాబాద్, మార్చి 14 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో గత ఏడాది పెద్ద చెరువు కట్ట మీద పునర్నిర్మాణం చేపట్టిన కట్టమైసమ్మ ఆలయానికి వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో యజ్ఞాలు, హెూమాలు నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమాల్లో మాజీ ఐటి శాఖ అధికారి రాములు, మాజీ సర్పంచ్ దంపతులు గడ్డం లావణ్య అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆవుసుల లావణ్య భాస్కరాచారి, మాజీ వార్డు సభ్యులు నిర్దుల అనిత మహేందర్ రెడ్డి, కందికొండ మల్లేశ్ గౌడ్ దంపతులు, గుమ్మళ్ల నర్సింహారెడ్డిలు కూర్చున్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. మాజీ వార్డు సభ్యుడు గడ్డం వెంకటరెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు వార్షికోత్సవానికి ఆర్థిక వనరులు సమకూర్చారు.

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్త హస్తం గుర్తును ధరించాలి



**నందిగామ, మార్చి 14 (ప్రజాజ్యోతి):** మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి ప్రచారానికి మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. నందిగామ మండలంలోని నరసప్పగూడ, అంతిరెడ్డిగూడ, మేకగూడ గ్రామాల్లో ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి. అనంతరం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త హస్తం గుర్తును ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్య బోధించే ప్రభుత్వ కళాశాలలో చేరండి

ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్ల ముందు కరపత్రాలు
పంచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు





**చేవెళ్ల మార్చి 15 (ప్రజా జ్యోతి):** ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్య బోధించే ప్రభుత్వ కళాశాలలో చేరాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత అన్నారు.ప్రభుత్వ కళాశాలలో మెరుగైన వసతులున్నాయి. విశాలమైన ప్రభుత్వ కళాశాల భవనం ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందిస్తామన్నారు. అపారమైన మేద శక్తి కలిగిన అధ్యాపకులు ఉన్నారు.రండి... ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి... ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించండి అంటూ... చేవెళ్ల మండలంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల ప్రాంగణంలో చేవెళ్ళ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు బంధువులకు కరపత్రాలు పంచారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలనివిద్యార్థులను ఆహ్వానించారు. కళాశాలలో ప్రవేశం పొందే విద్యార్థులకు ఉచితంగా దోస్త్ ఆన్లైన్ ద్వారా అడ్మిషన్ రిజిస్ట్రేషన్ చేస్తున్నామని వెల్లడించారు. ఇంటర్ పరీక్ష కేంద్ర ప్రాంగణంలో ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు కరపత్రాలు పంచడం విశిష్ట ప్రాధాన్యతను సంతరింపజేసింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనురాధ, రూప్నా రవీంద్రన్, వైష్ణవి, జ్యోతి, షేక్ మహమూద్, రవీందర్, సతీష్ బాబు వెంకటలక్ష్మి, శకుంతల, స్వర్ణలత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ యుబీ, ఆర్ ఓబీ, వాటర్ రిజర్వాయర్ల పనుల్లో వేగం పెంచాలి

– ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, మార్చి 14, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆర్ యుబీ / ఆర్ఓబీ ల తోపాటు గౌతమ్ నగర్ లో వాటర్ రిజర్వాయర్ ల నిర్మాణ పనులలో వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు.ఈ మేరకు గురువారం ఆయన, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్, అర్బన్ డెవల ప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆరన మాట్లాడుతూ..ప్రజల ఇబ్బందులు గుర్తించి ఇకనైనా ఆయా పనులు త్వరగా పూర్తి చేయాల న్నారు. తన వినతికి ప్రిన్సిపల్ సెక్రెటరీ సాను కూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, రాముయాదవ్, గౌలీ కర్ శైలేంధర్, గౌలీకర్ దినేష్ కుమార్,ఇబ్రహీం,డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, అనిల్ కిషోర్, రాజు తది తరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి కూలీలకు, ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

– బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్




**రాయపోల్ మార్చి 14 (ప్రజా జ్యోతి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామి కూలీలకు,ఉద్యోగులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం అనాజిపూర్, నర్సంపేట గ్రామాలలో ఉపాధి కూలీలను,ఉద్యోగులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా కూలీలకు,ఎపిఓ, టెక్నికల్, పిల్డ్ అసిస్టెంట్ లకు,కంప్యూటర్ లకు వెతనాలు అందక నరకయాతన పడుతున్నారు.పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకం కలిసిన కొమ్మూరి

**చేర్యాల ప్రజాజ్యోతి :**జనగామ నియోజకవర్గంలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ 10 కోట్లు,జనగామ మున్సిపాలిటీకి 25 కోట్లు చేర్యాల మున్సిపాలిటీకి10 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపరు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



# భువనగిరి లోక్ సభ స్థానానికి సిపిఎం పోటి



**చేర్యాల మార్చ్ 14:** భువనగిరి లోక్ సభ స్థానానికి సిపిఎం పోటిచేస్తుందని,సిపిఎం అభ్యర్థిని గెలిపించి ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్ పంపించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం రోజున సిపిఎం పార్టీ చేర్యాల,కొమురవెల్లి, మద్దూరు,దూల్మిట మండలాల నాయకుల సమావేశం చేర్యాల పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం లో మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని,కులాలు,మతాల పేరుతో విభజనలు తీసుకువచ్చి ప్రజల ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని,ఇలాంటి శక్తులను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, లౌకిక తత్వాన్ని,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల హక్కులను కాలరాసి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు చేకూర్చే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకొస్తూ రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నారని, దేశ ప్రయోజనాలను సామ్రాజ్యవాదులకు తాకట్టు పెట్టి సంపదను కొల్లగొడుతున్నారని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదలపై భారాల మోపుతున్నారని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో కార్పొరేట్ శక్తుల నుండి వేల కోట్ల రూపాయలు నిధులు సమకూర్చుకొని ఆ వివరాలను ప్రజలకు తెలియజేయకుండా చట్టాల్లో మార్పు తీసుకువచ్చి,ఆ అవినీతి సొమ్ముతో మళ్లీ గెలవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. దేశానికి అత్యున్నతమైన చట్టసభ లోక్ సభ అని ఆ సభలో పేద ప్రజల హక్కులను ప్రతిబింబించే విధంగా కేవలం కమ్యూనిస్టులు మాత్రమే పోరాడగలుగుతారని, అలాంటి పోరాట గొంతుకలైన సిపిఎం అభ్యర్థులను గెలిపించడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. ఇప్పటివరకు ఈ దేశాన్ని పాలించిన పాలక పార్టీలు దేశంలో నిరుద్యోగం,పేదరికం, ఆకలి, దారిద్రం పెంచాయి తప్ప పేద ప్రజల అభ్యున్నతికి ఏనాడు కృషి చేయలేదని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద, అవినీతికర శక్తులను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, బండ కింది అరుణ్ కుమార్, అత్తిని శారద, రాళ్ల బండి నాగరాజు, తాడూరి రవీందర్, పాల్గొన్నారు.

# పోషకాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జగదేవపూర్, మార్చి 14(ప్రజాజ్యోతి):** పోషకాలతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని అంగన్ వాడి సూపర్ వైజర్ పలు సునీత, రజిత అన్నారు. పోషక పక్ష ఉత్సవాల్లో భాగంగా గురువారం ఇటిక్యాల గ్రామంలో అంగన్వాడి కేంద్రం, పాఠశాలలో పోషక మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాలతోనే పిల్లలు గర్భిణీలు బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. చిరుధాన్యాలతో ఆరోగ్యమని ప్రతి ఒక్కరు చిరుద్యాన్యాలను అలవాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు



**తొగుట మార్చ్ 14 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో జరిగిన కేబినెట్ సమావేశంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బీసీ కులాలను గుర్తిస్తూ ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించడం మొదటి సారిగా ముదిరాజ్ ల అభివృదికీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముదిరాజ్ కుల బంధువుల తరుపున అభినందనలు అందులో ముఖ్యంగా మా ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిసి కార్పొరేషన్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అలాగే దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శీనివాస్ రెడ్డి కి తెలంగాణ ముదిరాజల మరియు వెంకట్రావుపేట గ్రామ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శీనివాస్ రెడ్డి కి తెలంగాణ ముదిరాజల మరియు వెంకట్రావుపేట గ్రామ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మెదక్ ఎంపీ బిజెపి అభ్యర్థిగా రఘునందన్ రావు నియామక పట్ల హర్షం

- రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు
- పార్లమెంట్ ఎన్నికల్లో రఘునందన్ రావు గెలుపు ఖాయం



**రాయపోల్ మార్చి 14 (ప్రజా జ్యోతి)** మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే. రాష్ట్ర నాయకులు మాధవనేని రఘునందన్ రావుకు అధిష్టానం టికెట్ ఇవ్వడం పట్ల రాయపోల్ మండల పార్టీ శ్రేణులు గురువారం మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజా గారి రాజా గౌడ్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ నుంచి బిజెపి అభ్యర్థిగా రఘునందన్ రావు అభ్యర్థిత్వాన్ని కేంద్ర అధిష్టానం పరిశీలించి టికెట్ ఇవ్వడం ఎంతో హర్షించేదగా విషయమన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అధిష్టానం సంచితస్థానం కల్పించడంతో మెదక్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాల్లో యువకులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు స్వాగతిస్తున్నట్లు ఆయన ఆయన పేర్కొన్నారు. రామన్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను మట్టికరిపించి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని రాయపోల్ మండలం బిజెపి అధ్యక్షులు రాజా గౌడ్ అన్నారు కేంద్రంలోని ప్రధానమంత్రి మోడీ పథకాలను చూసి ప్రజలు బిజెపి వైపు ఆకర్షితులు అవుతున్నారని. ఈ క్రమంలోని ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ . ప్రజా తీర్పు అనుగుణంగా పార్టీ అధిష్టానం ఇచ్చిన మెదక్ ఎంపీ సీటు ఈసారి బిజెపి కైవసం చేసుకోవడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు. దుబ్బాక మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రఘునందన్ రావు ని గెలిపించి దేశ ప్రధాని మోడీకి కానుక ఇస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల మాజీ బిజెపి అధ్యక్షులు మాదాసు వెంకట గౌడ్. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అందిపూర్ రాజు గౌడ్ కృష్ణ గౌడ్ నరేష్ గౌడ్ సిద్ధంకి ప్రభాకర్ రెడ్డి గజ్వేల్ రామచంద్రం గడ్డ మీది రాజు భాగన్నగారి సుఖేందర్ రెడ్డి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వడ్డేపల్లి వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు



**హుస్నాబాద్, మార్చి 14 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డెపల్లె వెంకటరమణ కూతురు శ్రీజ మృతి చెందడంతో గురువారం పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, అక్కన్నపేట మండల మాజీ అధ్యక్షుడు గోళ్లపల్లి వీరాచారి, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. అనంతరం శ్రీజ చిత్రపటానికి పూలు వేసి, నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో రైతుల సమావేశం

- రైతుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కారించాలి
- తెలంగాణ రాష్ట్ర రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు



**హుస్నాబాద్, మార్చి 14 (ప్రజా జ్యోతి):** రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతూ వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు చొరువ తీసుకొని పరిష్కారించే విదంగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు అన్నారు. గురువారం రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అనేక కష్టనష్టాలను ఓర్చుకోని పంటలు పండిస్తే సరియైన గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ఓట్ల అప్పుడే రైతుల సమస్యలపై రాజకీయ పార్టీలు మాట్లాడుతాయి తప్ప తరువాత పట్టించుకోనే పరిస్థితి లేదని అన్నారు. రైతులు అనేక పెట్టుబడుల పెట్టీ పంటలను పండిస్తే సరి అయిన పంటలకు గిట్టుబాటు ధర లేక తెచ్చిన అప్పులను తీర్చా లేక పోతున్నారని ప్రభుత్వ బ్యాంక్ లు రైతుల పంటకు సరిపడే అప్పులు ఇవ్వలేకపోవడంతో దానివల్ల ప్రవేట్ అప్పులు తీసుకుంటే వడ్డీకి వడ్డీ కట్టలేకపోతున్నారని అన్నారు. వ్యవసాయానికి పెట్టుబడులు పెరిగినవి పంటకు తగ్గ%శీ%ట్టుగా గిట్టుబాటు ధరలు లేవు అన్నారు. అటు తీవ్రమైన ఎండలకు భూగర్భజలాలు అడుగు అట్టిపోతున్నాయని ఒకనొకసారి పెను తు-పానుల వలన పంటలు చేతికి వచ్చిన పంటలు నష్టపోతున్నాయని రైతులకు కష్టాలు వచ్చినప్పుడు అదుకునే బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలి అన్నారు. రైతు రక్షణ సమితి ప్రధాన%శీ%గా నాలుగు డిమాండ్ లను ప్రభుత్వాల దృష్టికి తీసుకపోతుంది ఉపాధి హామీ పథకన్ని వ్యవసాయ పనులకు అనుసందానాన్ని చేయాలి, పంటలకు సరిఅయినా గిట్టుబాటు ధరలు కల్పించాలి, రైతులకు సకాలం ప్రభుత్వ ద్వార బ్యాంక్ అప్పులు ఇవ్వాలి, పంటలకు బీమా పథకాన్ని అమలు చేయాలి కోరారు. రైతు సమస్యలు తీర్చే పార్టీలకే రైతుల మద్దతు ఉంటుందని అన్నారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు మారెడ్డి రామలింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, సుద్దాల చంద్రయ్య, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, అయిలేని శంకర్ రెడ్డి, పాకాల శ్యాంసుందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అయిలేని గాల్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# నూతనోత్తేజంతో పనిచేయాలి

- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్
- వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం సర్వసభ్య సమావేశం
- జిల్లా అధ్యక్షులుగా శేషాచారి తిరిగి ఎన్నిక





**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** కొత్తగా ఏర్పడిన కార్యవర్గం నూతన ఉత్తేజంతో పనిచేయాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టీఎన్జీవో భవన్లో జిల్లా వసతి గృహ సంక్షేమ శాఖ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం మూడు సంవత్సరాల కాల పరిమితి పూర్తయినందున విధిగా తిరిగి సర్వసభ్య సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రక్రియ చేపట్టినందున వారిని అభినందించారు. నూతన కార్యవర్గం విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూనే ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం, ఉద్యోగుల సంక్షేమం కోసం టిఎన్జీవో సంఘం తలపెట్టే కార్యక్రమాలలో ప్రధాన భాగస్వామ్యమై సంఘ బలోపేతం కోసం తమ వంతు కృషి చేయాలి అన్నారు. మునుముందు నూతన పెన్షన్ విధానం, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు మరియు ఆదాయ పన్ను పరిమితి పెంపు తదితర సమస్యలపై సంఘటితంగా పోరాడి సాధించుకునే బాధ్యత భుజాన వేసుకుందామన్నారు. రాబోయే తరాలకు ఉద్యోగ వర్గాన్ని అందించి మార్గదర్శకత్వం కావాలన్నారు. అనంతరం నూతనంగా ఏకగ్రీవ ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించి జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌస్ అజ్మీ కార్యదర్శి మాధవ్ గౌడ్ లతో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు మంగ మనోహర్, పటాన్చెరు యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, వసతి గృహ సంక్షేమ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేందర్, మాజీ కార్యదర్శి శ్రీనివాస్, బద్రి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం**

అధ్యక్షులుగా కే శేషాచారికార్యదర్శిగా పి శేఖర్ సహాధ్యక్షులు, ప్రణయ్ కుమార్ కోశాధికారిగా తులసి రామ్ ఉపాధ్యక్షులుగా డి శివరాం, భాను సింగ్, ఎస్ నరసింహులు, డి సత్యనారాయణ, భూలత, సంయుక్త కార్యదర్శులుగా వై జనార్దన్, యాదయ్య, సుధాకర్ రెడ్డి, ఉమా, ఆర్యనైజింగ్ కార్యదర్శిగా రమేష్, ప్రచార కార్యదర్శిగా నవీన్ చారి క్రీడల కార్యదర్శిగా స్వామి, ఆఫీస్ సెక్రటరీ బి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా జుబేదా, గాయత్రి, దీప, సుమన్, విక్రమ్ స్వామి, సత్యనారాయణ లు ఎన్నికయ్యారు.

# చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 14** చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి లో గురువారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కౌడిపల్లి గ్రామానికి చెందిన మాసన్న గారి నవీన్ 34 సంవత్సరాలు గత కొన్ని రోజుల నుండి తాగుడుకు బానిసై నాడు గురువారం ఉదయం కొడుకు లోకేష్ తో చింతపండు కోసం బయలుదేరాడు గ్రామ శివారులోని చింత చెట్టుకు చీరతో ఉరివేసుకొని నవీన్ ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడు నవీన్ చెల్లెలు కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

# ఖాజాపూర్‌లో విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి



**సిర్గాపూర్ మార్చ్ 14(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో గురువారం విషాదం చోటుచేసుకుంది. పశువుల మేతకొరకు వెళ్లిన యువకుడు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. సిర్గాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖాజాపూర్ గ్రామానికి చెందిన జైపాల్ 30 సం" గ్రామ శివారులోనే తమ పొలం వద్ద పశువుల మేత కోస్తుండగా పక్కనే ఉన్న జొన్న పంట చుట్టూ కంచెకు అమర్చిన కరెంటు తీగకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై సిర్గాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ జహీరాబాద్ పర్యటన

- స్వాగతం పలికిన డిఆర్ యుసీసీ మెంబర్ షేక్ ఫరీద్





**జహీరాబాద్, మార్చ్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** గురువారం సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ జహీరాబాద్ లో పర్యటించారు. రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. వారికి ద్రకక్ డిఆర్ యుసీసీ మెంబర్ షేక్ ఫరీద్ స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ యుసీసీ మెంబెర్ షేక్ ఫరీద్ సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కి రైల్ సర్వీస్ అభివృద్ధి కోసం జహీరాబాద్ ప్రజల అభ్యర్థన లను వారి ముందు ఉంచి వినతి పత్రం అందజేశారు.1ి జహీరాబాద్ మీదుగా రైలు నం.1106 బీదర్ ముంబైని ప్రారంభించాలని అభ్యర్థన. చాలా మంది ప్రజలు వ్యాపారం, వ్యక్తిగత ప్రయోజనాల నిమిత్తం తరచుగా ముంబైకి వెళుంటారు. బీదర్-ముంబై రైలు నం 1106 జహీరాబాద్ నుండి ప్రారంభమైతే అది జహీరాబాద్ పరిధిలోని ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని రైల్వే శాఖకు ఆదాయాన్ని కూడా పెంచుతుందని తెలిపారు. (2ఊ రైలు నెం. 07609/07610 పూర్ణ తిరుపతిని ఎక్స్ప్రెస్ ని జహీరాబాద్ లో ఆపాలని అభ్యర్థన. జహీరాబాద్ లోనీ చాలా మంది ప్రజలు తిరుపతి తీర్థయాత్రను సందర్శిస్తారని. రైలు నెం..07609/07610 - పూర్ణ తిరుపతి జహీరాబాద్ రైల్వే స్టేషన్ను దాటుతుంది. కావున, వీలైనంత త్వరగా జహీరాబాద్ రైల్వే స్టేషన్లో రైలు నెం. 07609/07610 నిలుపు దలకు అవసరమైన ఏర్పాట్లు చేయ వలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించవలసిందిగా కోరారు. (3ఊ కోహీర్ పట్టణం సంగారెడ్డి జిల్లా దక్షిణ మధ్య రైల్వే సమీపంలోని ఎల్ సీ నెం. 24 వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం అభ్యర్థన. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం చాలా కాలంగా పెండింగ్లో ఉన్న డిమాండ్ అని.. కోహీర్ గ్రామం, సంగారెడ్డి జిల్లా. ఇది %చీ౧%-65ని కర్నాటకకు కలిపే ప్రధాన రాష్ట్ర రహదారి %ం% తరచూ గేట్ను మూసివేయడం వలన ఈ రహదారిలో అసౌకర్యం, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి కావున, సంగారెడ్డి జిల్లా, కోహీర్ పట్టణంలోని ఎల్ సీ %చీ%. 24 లో రోబో ఆర్ ఓ బి నిర్మాణా నికి వీలైనంత త్వరగా సదుపాయం కల్పించాలని కోరినారు. (4ఊ కోహీర్ రైల్వే స్టేషన్లో అన్ని ఎక్స్ప్రెస్ రైళ్లను ఆపాలని అభ్యర్థన. జహీరాబాద్ నియోజకవర్గంలో ఒక కోహీర్ గ్రామం ఉందని, అది హైదరాబాద్-బీదర్-ఔరంగాబాద్ రైల్వే లైన్ మార్గంలో వస్తుందని మీ దృష్టికి తీసుకు రావాలనుకుంటున్నాను. ఇది ఒక మేజర్ గ్రామ పంచాయతీ, మండల కేంద్రం కూడాను.. ఎక్స్ప్రెస్ రైలు స్టాపే లేదు %ం% కోహీర్ రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైలు ఆగాలని కోహిర్ ప్రజల నుండి చాలా కాలంగా డిమాండ్ ఉంది. కాబట్టి, కోహీర్ రైల్వే స్టేషన్ మీదుగా వెళ్లే ఎక్స్ప్రెస్ రైళ్లను వీలైనంత త్వరగా నిలిపివేసేలా ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. 5ఊ జహీరాబాద్ నుండి రైలు నం.77655 (డెమో) బీదర్ కల్బుర్గిని ప్రారంభించమని అభ్యర్థన. రైలు నెం.77655 (డెమో) బీదర్ నుండి కల్బుర్గికి ఉందని మీ దృష్టికి తీసుకు రావాలనుకుంటున్నాను. జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు కల్బుర్గి, బీదర్‌లకు తరచూ వస్తుంటారు. బీదర్ కల్బుర్గి రైలు నెం.77655 (డెమో) జహీరాబాద్ నుండి ప్రారంభమైతే, అది నియోజకవర్గ ప్రజలకు సౌకర్యాన్ని కల్పిస్తుంది, రైల్వే శాఖకు ఆదాయాన్ని పెంచడంలో కూడా ఇది సహాయపడుతుంది. కావున, రైలు నెం.77655 (డెమో) బీదర్-కల్బుర్గి జహీరాబాద్ రైల్వేస్టేషన్ నుండి బయలుదేరేలా ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాము.

# శ్రీ రాచన్న స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం

- ధ్వజారోహణ శిఖర పూజ ప్రారంభించిన శ్రీశ్రీశ్రీ శివయోగి శిచార్య మహాస్వామి





**జహీరాబాద్, మార్చ్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గం కోహిర్ మండలం బడంపేట గ్రామంలో గల రాచన్న స్వామి ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ జాతర మహెూత్సవం సందర్భంగా గురువారం స్వామివారికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన గంగపూజ స్వస్తి పుణ్యం అంకురార్పణ నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు జగదీశ్వర్ స్వామి తెలిపారు. శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి ధ్వజారోహణం శిఖర పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి జాతరాని ప్రతి ఒక్క భక్తులు భక్తి శ్రద్ధతో సద్వినియోగం చేసుకొని స్వామివారిని దర్శించుకోవాలని శ్రీశ్రీశ్రీ శివయోగి శివచార్య తెలిపారు. ఆలయ ఈవో శివ రుద్రప్ప మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకి ఎలాంటి ఇబ్బందులు కలకుండా ఆరోగ్య శిబిరాలు, పోలీస్ సిబ్బందిచే బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. జాతర సందర్భంగా ప్రతిరోజు అన్నదానం ఉంటుందన్నారు. జహీరాబాద్ మనీయర్ పల్లి నుండి బడంపేట దేవస్థానం వరకు టిఎస్ఆర్టిసి జహీరాబాద్ వారిచే ప్రత్యేక బస్సులు నడుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జగదీశ్వర్ స్వామి, మల్లికార్జున స్వామి ఆలయ అర్చకులు చిన్న వీరయ్య స్వామి, బుచ్చయ్య స్వామి, ఆలయ ఇన్చార్జి శివానంద్ స్వామి, పి.దయానంద్ పాటిల్, ఆర్ సరస్వతి, బి.సిరుపాల్, జి,గోపాల్, పి.అంజయ్య, పి అశోక్, సి అశోక్, రాచయస్వామి, సోమలింగం శివరాజ్, శివమూర్తి స్వామి, భీమ్ సింగ్, గడ్డ గోపాల్, డి బసవరాజ్, బోయిని శ్రీపాల్, పి అంజయ్య, జే ప్రభాకర్, ఎన్ నాగేశ్వర్, ఎమ్ రాజు, రాచమల్ల సరస్వతి, జి యాదయ్య, యం మహేశ్వర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ కమిటీలచే పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు
- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి
- 2023 డేటా ప్రకారం చేపట్టాల్సిన పనులకు పరిపాలన అనుమతులు వెంటనే మంజూరు
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్‌లతో రివ్యూ నిర్వహించిన సీఎస్



**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వస్తువులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూమహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను- సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారని అన్నారు. గ్రామంలో 2,3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని, కమిటీ అధ్యక్షులు, మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సిఎస్ సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫారలు కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి ఎస్ కలెక్టర్లకు సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు. 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి జిల్లా సమాఖ్య కు అప్పగించాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్య కు, కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ




నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించే జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు డ్రెస్ కోడ్ యూనిఫామ్స్ మహిళా సంఘాల ద్వారా కుట్టుటకు కొలతలు తీసుకునే ప్రక్రియ రాబోవు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వ బీసీ,ఎస్సీ ,ఎస్టీ ,సోషల్ వెల్ఫేర్, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి సమన్వయంతో మండలల వారిగా మున్సిపాలిటీల వారీగా బాలురు ,బాలికల పాఠశాలలు ఎన్ని ఉన్నాయి గుర్తించాలన్నారు .డ్రింకింగ్ వాటర్ స్టోరేజ్ లేని దగ్గర స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని మైనర్ ,మేజర్ వర్క్స్‌ప్రతిపాదించాలని ,ఎడ్జస్టింగ్ టాయిలెట్స్ ఏమైనా ఉంటే మరమ్మతులు చేయించాలని ఎలక్ట్రిఫికేషన్ నూతన మరుగుదొడ్లు నిర్మాణంలో భాలికల పాఠశాలకు ప్రతిపాదించాలన్నారు. పాఠశాలలో బాల బాలికలకు యూనిఫామ్ కుట్టుటకు కొలతలు క్లాస్ వైస్ లిస్టు తీసుకుని పాఠశాలలను నడుస్తున్న సమయంలోనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. గ్రామపంచాయతీ స్థాయిలో అనుభవిజ్ఞులైన గ్రామైక్య సంఘలను గుర్తించిఏపీఎం సూపర్వైజర్ లో పర్యవేక్షణ చేసి వారికి మాత్రమే యూనిఫామ్ కుట్టుటకు అనుమతించాలన్నారు. క్వాలిటీ కి ప్రాధాన్యతనివ్వాలనిమ్యాచింగ్ అనేది ప్రాపర్ గా ఉండాలని మెదక్ మండల హెడ్ క్వార్టర్ లో మున్సిపాలిటీలో ఎక్కువమంది వివో లు యూనిఫామ్ కుట్టే అనుభవజ్ఞులు ఉంటారని చెప్పారు.మన ఊరు మనబడి భాగంగా ప్రారంభించిన వర్కులు 34 శాతం ఉండగా 66% ఏమైనా రిక్వైర్మెంట్ గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఏడి మైన్స్ జయరాజ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఈఈ నర్సింలు , మోప్మా పిడి ఇందిరా,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనతో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 14 :** పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తా లో పాలాభిషేకం జరుపుకున్న జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలీలు.ఈ సందర్భంగా పద్మశాలి రాష్ట్ర చేనేత కన్వీనర్ మేడం రామకృష్ణ , పద్మశాలి జిల్లా అధ్యక్షులు పులిపాటి వెంకటేష్, పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు నామాల శ్రీకాంత్ మాట్లాడుతూ, పద్మశాలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు, కార్పొరేషన్ కి విధి విధానాలు ఏర్పాటు చేసి పద్మశాలీలను అన్ని విధాలుగా ఆదుకునే దిశగా ,చేనేత కార్మికులకు గతంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగిస్తూ మరల కొత్త పథకాలను ప్రవేశపెట్టి చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరాలు ఎంతైనా ఉన్నావని ఆ దిశగా ఆలోచన చేసి తొందరలోనే విధివిధానాలు ఖరారు చేసి పద్మశాలి కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని ,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి విన్నవించుకుంటున్నాం. పద్మశాలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా పద్మశాలి కుల వృత్తులలో ఉన్న వారికి అన్ని విధాలుగా ఆదుకుంటారని జిల్లా పద్మశాలి సంఘం ,పట్టణ పద్మశాలి సంఘం ,పద్మశాలి కుల బంధువులు అందరూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు కోరుచున్నాం . పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు మరోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అక్కల రమాదేవి, మాజీ ఆప్కో డైరెక్టర్ దామవీరన్న, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అక్కల శ్రీనివాసులు, పుల్పాటి ఆంజనేయులు, తిరుమల సత్యనారాయణ ,బీజ్జి లక్ష్మీనారాయణ, చిన్ని నాగరాజు ,అక్కల విశ్వనాథం, పగడాకుల గోపాల్ ,బుదార్పు నాగరాజు , పోతు లక్ష్మన్న, ఏ రఘు, చిలువేరి సాయిబాబా, ఏరువా రామస్వామి, జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పద్మశాలి కుల బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి విముక్తి మార్గదర్శి కారల్ మార్క్స్



**అలంపూర్ (ప్రజా జ్యోతి) మార్చి 14:** ప్రపంచ మానవాళి విముక్తికి మార్గదర్శి కారల్ మార్క్స్ అని సిపిఎం జిల్లా నాయకులు జి రాజు, మండల కార్యదర్శి బి నరసింహ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు కారల్ మార్క్స్ 141 వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...సిపిఎం జిల్లా నాయకులు జి. రాజు మాట్లాడుతూ... కారల్ మార్క్స్ అసమాన మేధోసంపన్నుడని, ఆయన 1883 మార్చి 14న అస్తమించాడని వారు అన్నారు. మార్క్స్ గొప్పతనం సమాజానికి అందించిన సేవలు, అతని పేరు, అతని పనితనం రెండు యుగాలకు మనుగడ సాగిస్తాయని అన్నారు.ఆయన జీవతం సమాజానికి అందించిన వర్గ పోరాటమే సమాజ మార్పుకు చోదక శక్తిగా పనిచేస్తుందని అన్నారు. శ్రమ దోపిడీ సమాజంలోని అన్ని రకాల ఆసమానతలకు, అణిచివేతలకు, దురాచారాలకు, మూలమని దానిని అధిగమించడానికి శ్రమదోపిడిని, నిర్మూలించాలని దానికి వర్గ పోరాటమే ఆయుధమని చెప్పిన మహనీయుడు కారల్ మార్క్స్ అని వారు కొనియాడారు. ప్రజల కష్టాలకు, కన్నీళ్ళకు మూలం వేరే ఎక్కడో లేదని శ్రమ దోపిడే వాటికి కారణం అని విడమరచి చెప్పిన మహనీయుడని, మానవ సమాజానికి విముక్తి మార్గం చూపి సమాజ గతిని మార్చిన ఘనత కారల్ మార్క్స్ కు దక్కుతుందని అన్నారు. మానవాళి మనుగడలో ఉన్నంతకాలం కారల్ మార్క్స్ జీవించి ఉంటాడని వారు అన్నారు. కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ నాయకులు కె.నాగరాజు, ఆశన్న, మాలిక్, సిద్ధయ్య, ఏలీయా,రఫీక్,డ్రైవర్లు నరసింహ,నాయుడు,బాషా, శాసు,హమాలీ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరం

## పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్

**అచ్చంపేట మార్చి 14( ప్రజా జ్యోతి)** పద్మశాలి సమాజం కోసం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలిలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇది ఎంతో ప్రయోజనకరమని పద్మశాలి యువజనసంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి మరియు చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవి. పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం చేనేత వృత్తికి దూరంగా ఉన్నారు. వారి సంక్షేమం మరియు అభివృద్ధి కోసం పలు చర్యలు తీసుకోవలసిందిగా గత ప్రభుత్వాలను అభ్యర్థించినా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన పేర్కొన్నారు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వృత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి కొరకు



పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 30 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసగా పని చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు పద్మశాలి కార్పొరేషన్ పద్మశాలి కుల బంధువులకి మరియు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ పద్మశాలి సమాజంలో అత్యంత వెనుకబడిన వారికి వెన్నుదన్నుగా నిలవాలని ఆశిస్తున్నాము. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు సహకరించిన క్యాబినేట్ మంత్రులకు అచ్చంపేట, స్థానిక శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ గారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలీలు తదితరులు పాల్గొన్నారు.

# జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలకు వంట పాత్రల వితరణ

## – దామోదర్ రెడ్డి, పహిల్వాన్‌లను సన్మానిస్తున్న దృశ్యం



**మానవపాడు, (ప్రజా జ్యోతి) మార్చి 14.** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు వంట పాత్రల వితరణ చేసిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ పహిల్వాన్, మరియు పూర ప్రముఖులు మాజీ సర్పంచ్ భర్త దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలో 50 కేజీల వంట పాత్రలను అందజేయడం జరిగింది అని ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న, శ్రీనివాస్ రెడ్డి, యోగి, పిడి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది పాఠశాలకు వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు తదితరులు హర్ష వ్యక్తం చేశారు.

# గిరిజన హక్కుల గర్జన పేరుతో జరుగు రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

## – కరపత్రం విడుదల చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్



**అచ్చంపేట మార్చి 14 ప్రజా జ్యోతి** ఈనెల 20వ తేదీన నాయక్ వర్ధంతి రోజున హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న గిరిజనుల హక్కుల గర్జన సదస్సు కరపత్రమును సిఐటియు కార్యాలయం ముందు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 2024 పార్లమెంట్ ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో దేశవ్యాప్తంగా జరగనున్నాయని అధికారంలోకి రావడం కొరకు అధికార బిజెపి ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని దేశవ్యాప్తంగా గిరిజనుల ఓట్లను ఆకర్షించేందుకు మోసపూరిత వాగ్దానాలు చేసేందుకు ఎన్నికల మేనిఫెస్టోను సిద్ధం చేసుకుంటున్నాయని ఇటువంటి నేపథ్యంలో గిరిజనుల సమస్యల హక్కులపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని రాజకీయ పార్టీల అజెండాలో గిరిజన డిమాండ్లపై డిక్లరేషన్ ప్రకటించడం కొరకు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన హక్కులకై గర్జన పేరుతో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామని వారు అన్నారు. గిరిజన తెగలు చేసిన బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లు ఫలితంగా స్వాతంత్ర ఉద్యమం స్ఫూర్తితో గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు చట్టాలు కల్పించబడ్డాయని అనేక రాష్ట్రాల్లో 5, 6 షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించి అందులో గిరిజనులకు స్వయం నిర్ణయాధికారాలు అడవులు అటవీ భూములు, అటవీ సంపదపై హక్కులు ఉన్న 1/70 చట్టం , పేసా చట్టం ,అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006, ఆర్టికల్ 371 ఏ నుండి హెచ్ వరకు ఈశాన్య రాష్ట్రాల గిరిజన హక్కులు ఆర్టికల్ 275(1)విద్యా, ఉద్యోగాల్లో 100% స్థానిక గిరిజనులకే రిజర్వేషన్ కల్పించే జీవో నెంబర్ 3 అనేకం అమలులో ఉన్నాయని ఒకే దేశం ఒకే చట్టం పేరుతో బిజెపి ప్రభుత్వం గిరిజనులకు కల్పించబడ్డ ప్రత్యేక హక్కులన్నింటినీ తొలగించుకునేందుకు సిద్ధపడుతుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సదస్సుకు ఆదివాసి గిరిజన సంఘాల ప్రజా ప్రతినిధులు మేధావులు పాల్గొంటారని వారు తెలియజేశారు. గత పది సంవత్సరాల కాలంలో గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం విఫలమయ్యిందని గిరిజనులు అభివృద్ధి సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందని కేంద్ర బడ్జెట్లో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించి ఖర్చు చేయాల్సిన నిధులను లక్షల కోట్లు దారి మళ్లించిందని దేశంలో ఏడు శాతంగా ఉన్న గిరిజనులకు రిజర్వేషన్లు 12 శాతానికి పెంచకుండా నిర్లక్ష్యం చేసిందని, అగ్రవర్ణ పేదల పేరుతో 10 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం వేలాది గిరిజన యువతకు ఉపాధి కల్పించే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయలేమని చేతులెత్తేసిందని అన్నారు గిరిజనులకు 80 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏర్పాటు చేయాల్సిన గిరిజన యూనివర్సిటీని కేవలం ఏడు శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేస్తూ గిరిజనులకు అన్యాయం చేసిందని అన్నారు. యూరెనియమం తవ్వకాల తో నల్లమల్ల అడవులను ధ్వంసం చేసేందుకు సిద్ధపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దేశా నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ నాయకులు శ్రీను, .రాజేష్, బి పవన్ కే ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# చేన్నిపాడులో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## – మాట్లాడుతున్న జిల్లా జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్



**మానవపాడు, (ప్రజా జ్యోతి) మార్చి 14.** జోగుళాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని చెన్నిపాడు గ్రామంలో.. అలంపూర్ మాజీ శాసనసభ్యులు,మరియు ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు, మండలం కో ఆప్షన్ మెంబర్ మరియు జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ సిరాజ్ అధ్యక్షతన, గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలలో చెప్పిన మాట ప్రకారం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. మరియు 500/-రూ లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల బీమా, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సౌకర్యం, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపే హామీలను నెరవేర్చుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా అధినేతలకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి, మానవపాడు పరమేష్ నాయుడు, శాంతన్న, శేఖర్, ప్రభాకర్, గణేష్, విశ్వనాథ్ నాయుడు, వెంకటేశ్వర్లు, ఖజా, డాన్ సూరి, ఆటో మాలిక్,మరియు వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలను పెంపొందించుకునెందుకు కృషి చేయాలి

## – కేంద్రీయ భూగర్భ జల బోర్డ్ రీజినల్ డైరెక్టర్ కృష్ణమూర్తి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 14(ప్రజా జ్యోతి):** భూగర్భ జలాలను పెంపొందించేందుకు గాను వర్షపు నీటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని కేంద్రీయ భూగర్భ జల బోర్డు రీజినల్ డైరెక్టర్ జి. కృష్ణమూర్తి అన్నారు. గురువారం కలెక్టరేట్ జిల్లా సమాఖ్య భవనంలో భూగర్భ జలాల సమస్యలు, నిర్వహణపై ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులకు ఎవరు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజినల్ డైరెక్టర్ మాట్లాడుతూ... వర్షాల ప్రభావం వల్ల ఉపరితల జలం మానవ అవసరాలకు సరిపోవడం లేదన్నారు. ప్రతి నీ బిందువును ఒడిసిపట్టేందుకు చెక్ డాను నిర్మాణాలు పెద్ద మొత్తంలో చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు చురుగ్గా పాల్గొని భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగు కార్యాచరణలను చేపట్టాలని ఆయన తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పెద్ద మొత్తంలో చెరువులు కుంటల్లో వర్షపు నీరు వచ్చే విధంగా కాలువల ఏర్పాట్లకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భూగర్భ జలాల శాస్త్రవేత్తలు రాణి వి.ఆర్, డాక్టర్ సుధీర్ కుమార్, టీ.మాధవ్ అథర్వ పవర్, యాదయ్య, శరత్ లతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**రాజోలి, మార్చి 14, (ప్రజాజ్యోతి) :** అలంపూర్ నియోజవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంపై రాజోలి కాంగ్రెస్ మండల అధ్యక్షులు దస్తగిరి ఆధ్వర్యంలో రాజోలి బస్టాండ్ ఆవరణంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోపే హామీలను నెరవేర్చుతున్న ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమేనని హర్షం వ్యక్తం తెలుపుతూ నినాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దస్తగిరి, హుస్సేన్, పవన్ కుమార్, మూగేన్న పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారం కోసం రాజీ మార్గమే రాజ మార్గం

## – జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి14(ప్రజా జ్యోతి):** కేసులు పరిష్కరించుకునేందుకు రాజీ పడడమే రాజ మార్గమని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. రాజీ పడదగిన కేసులలో రాజీ కుదుర్చుకునేందుకు ఈ నెల 16న శనివారం న్యాయ శాఖ ఆద్వర్యంలో లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.. కేసులలో రాజీ అవ్వాలనుకున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కక్షిదారులు ఎవరైనా తమ కేసుల రాజీ కొరకు వేచిచూస్తున్నట్లు అయితే 16న జరిగే లోక్ ఆధాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నవారు రాజీ కావాలి అనుకుంటే తమ స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఈ సందర్భంగా తెలియజేసినారు.

# నూతన కార్పొరేషన్లు ఏర్పాటుకు ఆమోదం పై హర్షం

– బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



పరిగి, మార్చి 14 : (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం దళిత గిరిజన బహుజనుల కోసం కార్పొరేషన్స్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ హర్షం వ్యక్తం చేసివారు. మంగళవారం జరిగిన తెలంగాణ కేబినెట్ మంత్రివర్గ సమావేశంలో బీసీ ఎస్టీ ఎస్సి బిడ్డల కోసం 16 కార్పొరేషన్లు ఏర్పాటుకు ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహచర మంత్రివర్గానికి, తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వానికి యావత్ ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గం తరపున ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినారు.

# శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ మహా పురుషుడు

– సేవలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు

– ప్రతి తాండకు బస్సు సౌకర్యం కల్పిస్తా – పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

–తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూర్ మార్చి 14 ప్రజా జ్యోతి :- శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ గిరిజనులకు ఆరాధ్య దైవమని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూర్ మండలం గుంట్ల మడుగు తండాలో వెలసిన సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వేసవిలో త్రాగు నీటి సమస్య పరిష్కారం కోసం బోర్లు మంజూరు చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాండూర్ నియోకవర్గ వ్యాప్తంగా 3 వేల 500ల ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టడం కోసం కోసం అధికారికంగా ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. అలాగే తండా కు బస్సు సౌకర్యం కల్పించే విధంగా ఆర్ టి సి డిపో మేనేజర్ తో మాట్లాడి త్వరలోనే బస్సు సౌకర్యం కూడా కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దేముల్ జెడ్పిటిసి ధారా సింగ్, పిఏసిఎస్ చైర్మన్ రవి గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్,కరణ్ కోట్ ఎంపీటీసీ రాజకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు నాగప్ప, పార్టీ సీనియర్ నాయకులు వడ్డె శ్రీనివాస్, పట్లోళ్ళ బాల్రెడ్డి, శామప్ప, నారాయణరెడ్డి, పురుషోత్తం రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు , ఎంపిటిసిలు, యువకులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

– ఎన్ హెచ్ 167 రోడ్డులో రైతులకు తీవ్ర నష్టం

– ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి విన్నవించిన రైతులు



తాండూర్ మార్చి 14 ప్రజా జ్యోతి :- తాండూరు పట్టణ శివారులో నుండి ఎన్ హెచ్ 167 రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి రైతులు విన్నవించారు. గురువారం రోజు ప్రజా భవన్ లో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన పాత తాండూర్ కు చెందిన బాధిత రైతులు నష్టపరిహారం లో ప్రభుత్వం తగిన ప్రాథమిక ఇవ్వడం లేదని మొరపెట్టుకున్నారు. ఎన్ హెచ్ 167 హైవే లో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నుంచి తగిన నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు ప్రభుత్వం 1:5 చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని.. లేకుంటే.. రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు అనంతయ్య, మనోహర్, మల్లేశ్, అశోక్, బాను పలువురు రైతులు ఉన్నారు.

# కుడల ఎనికె పల్లిలో ఎన్నో అందమైన అందరికీ జరుగుతున్నాయని గ్రామస్తులు చెప్పడం జరిగింది



మోమిన్పేట్మార్చి 14 ప్రజా జ్యోతి మోమిన్పేట్ ఎనికె పల్లి గ్రామంలోసీయోను కొండపైన చాల మంచి వాతవరణతో ఉన్నది అట్టి సమాచారమును ఈ క్రింది విధంగా ఉన్నాయి కొండ పైకి వెళ్ళడానికి బిటి రోడుకు అనుకొని 200 మీటర్స్ దూరము వరకు మట్టి రోడ్ ఉన్నది కొండపై వరకు వేకిల్స్ వెల్లుతాయిచాల మంది విశ్వాసులు కొండ పైకి వచ్చి ప్రార్థన చేసుకొంటు కొంత సమయం గడిపి వెళ తున్నారు కొండ పైన మిరు ఎక్కడ ఉన్నా మీకు నిట్టి సౌకార్యము నాలుగు ఐదు స్థలములో సిమ్టెక్ లలో నల్లలతో మంచి నీరు ఉన్నది కొండ పైన మొమిన్ పెట్ విశ్వాసి వేయించిన బోరు బావి ఉన్నది కొండ పైన మూడు చోట్ల సిలువలు ఉన్నయి పెద్ద సిలువకు ముందు భాగములో 50 మంది పట్టెటంత పెద్ద స్టేజి ఉన్నది స్టేజికి ముందు భాగములో 500 మంది కూర్చునుటకు స్థలము ఉన్నదీ పార్కింగ్ సౌకర్యం కూడ ఉన్నదీ పెద్ద సిలువకు ఎడమ చేతి వైపునకు మందిర నిర్మాణం పనులు జరుగుతున్నవి సిమెంట్ పిల్లర్స్ 20 వేసినాము పనులు జరుగుతున్నవి మందిరము పొడవు 100 మీటర్స్ మందిరము వెడల్పు 75 మీటర్స్ సీయోను కొండ మెంటినెన్స్ మెత్తం ఎనికె పల్లి గ్రామ నివా స్తులది హిండి పెండెంట్ సంఘం కనుక సీయోను కొండపైకి అన్ని సంఘాల క్రైస్తవ విశ్వాసులు

# పంటలు మద్దతు ధర గ్యారెంటీ చట్టం అమలు చేయాలి



కొడంగల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ : కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ పది సంవత్సరాల మోడీ పరిపాలనలో వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో పడి రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక పండించిన పంటలకు పంటల భీమా పథకం లేక దేశంలో ఓ పక్క అతివృష్టి అనావృష్టితో పంటలు సరిగా పండక పోవడం తో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు పంటల కు మద్దతు ధర తో పాటు ఉద్యానవనాలు మరియు తృణధాన్యాల పంటలు , గోధుమ వరి తదితర పంటలకు పంటల బీమా గ్యారెంటీల చట్టం అమలు చేసి రైతులను వ్యవసాయ రంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రైతు వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా కార్మిక కర్షకులు వ్యతిరేకిస్తున్నారని ఇప్పటికైనా మేల్కొని కర్షక కార్మిక రంగాలను పటిష్టం చేసి మూడింతలు చేయాలని దేశంలోని రైతులను అతివృష్టి అనావృష్టితో అల్లాడుతున్న రైతుల అందరిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# మొక్కజొన్నలో కత్తెరపురుగు నివారణ చర్యలు పాటించాలి



మర్పల్లి మార్చి 14(ప్రజాజ్యోతి ) మర్పల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి డా టి. నాగేందర్ రెడ్డి పరిశీలించడం జరిగింది. మొక్కజొన్న లో కత్తెర పురుగు ప్రభావం ఎక్కువగా ఉంది అని తెలియజేశారు.మొదటి దశ గొంగళి పురుగులు ఆకులపై పత్రహరితాన్ని గోకి తింటూ ఆకులపై రంధ్రాలను చేస్తుంది. ఇటువంటి రంధ్రాలు ఆకులపై నిలువుగా కనిపిస్తాయి. గొంగళి పురుగు పెరిగేకొద్ది ఆకుల చివరల నుండి తింటూ ఆకులపై కత్తిరించినట్లుగా కనిపిస్తూ ఆకులను పూర్తిగా తినివేయుట గమనించవచ్చు. ఆకు సుడులను మరియు కాండాన్ని కూడా తొలచి రంధ్రాలను చేసి పంటను నష్టపరుస్తుంది. మొక్కజొన్న కంకి మరియు లేత కండె భాగాన్ని కూడా తిని నష్టపరుస్తుంది. కత్తెర పురుగు ఉధృతి కాకుండా ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి దాని నివారణకు చర్యలు చేపట్టాలి. వారం నుంచి పది రోజులలోపు కత్తెర పురుగు ఉనికిని గమనించే లింగాకర్షక బుట్టలు ఎకరానికి 8 నుంచి 10 అమర్చుకోవాలి. అదే విధంగా పురుగు ఉధృతిని అరికట్టేందుకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు, లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 80 మిల్లీలీటర్లు నీటిలో కలిపి ఎకరానికి పిచికారీ చేయాలి. లేదా స్పినటోరియం 1మిల్లీలీటర్లను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ద్రావణం మక్కజొన్న మొవ్వు సుడులలో పడేవిధంగా పిచికారీ చేయాలి. ఈ చర్యలు చేపడితే మక్కలో కత్తెర పురుగును నివారించవచ్చు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్, విష్ణు వర్ధన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం

### – దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**రాయపోల్/ దౌల్తాబాద్ మార్చి 14( ప్రజా జ్యోతి):** అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో గొడుగుపల్లి, కోనాపూర్, మహ్మద్ షాపూర్, తిరుమలాపూర్, ముత్యంపేట, దొమ్మాట గ్రామాలలో బీసీ కమ్యూనిటీ హాల్ , సిసి రోడ్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, గతంలో మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులకు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిందన్నారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ తక్షణమే స్పందించి మాజీ మంత్రి ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి పనులకు నిదులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ఐదు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. త్వరలోనే రైతులకు రుణమాఫీ ఏకకాలంలో అమలుచేసి తీరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారులాలు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, దౌల్తాబాద్ మాజీ సర్పంచ్లు ఆది వేణుగోపాల్, భద్రయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, మల్లారెడ్డి, పడాల మల్లేశం, డాకోల్ల ఆంజనేయులు గౌడ్, బ్యాగరి రాజు, తలారి మహేష్, స్వామి, కసిం, ఇమ్రాన్, అంజి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం ప్రారంభం

### – భద్రాచల కల్యాణానికి గజ్వేల్ నుండి గోటి తలంబ్రాలు
### – రామకోటి రామరాజు కృషి, పట్టుదల అభినందనీయం
### – ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి




**రాయపోల్ మార్చి 14 ప్రజా జ్యోతి** భద్రాచలంలోని సీతారాముల కల్యాణానికి అందించే గోటి తలంబ్రాల దీక్ష గురువారం నాడు కృష్ణాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించి భక్తులకు గోటి తలంబ్రాల ప్యాకెట్లను అందజేసిన ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించిన భద్రాచల దేవస్థానం అపర రామదాసుగా కీర్తించి 150కిలోల ఓడ్లను అందించడం తెలంగాణ రాష్ట్రంలోని ఏ సంస్థ కు ఇవ్వని అవకాశాన్ని మన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి ఇవ్వడం హర్షించదగ్గ గొప్ప విషయమన్నారు. గోటితో వొలిచే ఈ అద్భుత కార్యక్రమంలో మనందరం పాల్గొనడం మన అదృష్టం అన్నారు. భద్రాచలం మనం వెల్లకపోయిన కల్యాణానికి మన గజ్వేల్ నుండి గోటి తలంబ్రాలు వెళ్ళడం మనం చేసుకున్న పుణ్యం అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మన గజ్వేల్ పేరును భద్రాచల దేవస్థానంలో చిరస్థాయిగా నిలబెట్టిన అపర రామభక్తుడు రామకోటి రామరాజు ధన్యుడన్నాడు. గత సంవత్సరం కూడా గోటి తలంబ్రాల దీక్షలో వేలాది భక్తులు పాల్గొన్నారని ఈ సంవత్సరం 150కిలోల వొడ్లు వోలవాలి కాబట్టి లక్షల మంది భక్తులే లక్ష్యం అని శ్రీకారం చిట్టిన రామకోటి రామరాజు జీవితం ధన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం కృష్ణాలయం అధ్యక్షులు ఎలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, దూబకుంట మెట్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య,




ఇటిక్యాల చంద్రశేఖర్, నంగునూరి సత్యనారాయణ, గుంటుకు రాజు, తాళ్ల పందు, కరాటే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనార్టీ దూదేకుల సంక్షేమానికి నిధులు మంజూరు చేయాలి

### – తెలంగాణ మైనార్టీ దూదేకుల వృత్తి సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మహమ్మద్ సాజిద్



**రాయపోల్ మార్చి 14 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రస్థాయిలో నూతనంగా కులాల వారీగా 16 కార్పొరేషన్ లు ఏర్పాటు చేస్తామని నిర్ణయించడం జరిగిందని దానిలో భాగంగానే ముస్లిం మైనారిటీ దూదేకుల కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ముస్లిం నూర్ బాష్ /దూదేకులహౌవృత్తి సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనాభా పరంగా 20 లక్షలు మంది మైనార్టీ ముస్లిం దూదేకులుహౌన్నారని పేర్కొన్నారు. సచార్ కమిటిహౌ రిపోర్ట్ ప్రకారం దళితుల కంటే దూదేకుల సంఘీయులు వెనుకబడి ఉన్నారని రిపోర్ట్ స్పష్టంగా తెలిపారు. అయినప్పటికీ ఇప్పటి వరకుహౌ దూదేకుల సంఘీయుల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యహౌ స్థితిగతులలో ఎటువంటిహౌమార్పుహౌలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ముస్లిం దూదేకులహౌవృత్తి సంక్షేమ సంఘ రాష్ట్ర కమిటీ నుంచి అనేక సార్లు తెలంగాణ రాష్ట్రహౌప్రభుత్వం దృష్టికి దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుకై పలుమార్లు వినతి పత్రాలను, సమావేశాలు ఏర్పాటు చేసినా ఫలితం లేకపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలన అధికారంలోకి వచ్చిందని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముస్లిం మైనారిటీ దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద మైనారిటీ దూదేకుల ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుందన్నారు.

# రాహుల్ గాంధీ జోడో యాత్ర-దేశంపై ప్రభావంపై వ్యాస రచన పోటీలు

### – ఏప్రిల్ 7 న రవీంద్ర భారతిలో బహుమతుల ప్రధానోత్సవం
### – ప్రథమ బహుమతి రూ.1 లక్ష, ద్వితీయ రూ.75, తృతీయ రూ.50 వేలు
### – నేషనల్ ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రెసిడెంట్ ఆళ్ళ రామకృష్ణ



**హైదరాబాద్, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** గత సంవత్సరం నుండి దేశంలో వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న 'రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర–భారత దేశంపై దాని ప్రభావం' అనే శీర్షికపై ఉభయ తెలుగు రాష్ట్రాల ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నట్లు నేషనల్ ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రెసిడెంట్ ఆళ్ళ రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 7 న ఆదివారం ఉ.10 గం.లకు రవీంద్రభారతి వేదికగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంపై వ్యాసాలు 2 వేల పదాలు మించకుండా(తెలుగు లేక ఇంగ్లీషు భాషల్లో) ఫోన్ : 9966944233 నెంబర్ కు వాట్సాప్ లేదా ఈ నెల మార్చి 31 లోపు ఆళ్ల రామకృష్ణ, విల్లా నెంబర్–42, సైబర్ మెడోస్ సొసైటీ, కొండాపూర్ హైదరాబాద్–84 అడ్రస్ కు పంపించాలని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ.1 లక్ష నగదు, రెండవ బహుమతి రూ.75 వేలు, మూడో బహుమతి రూ.50 వేలు, ప్రోత్సాహక బహుమతులు రూ.10 వేల చొప్పున ఉభయ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల సమక్షంలో అందజేస్తామని ఆళ్ల రామకృష్ణ తెలిపారు.

# యోగాతో మానసిక ప్రశాంతత, శారీరక వికాసం

### – యోగా మాస్టర్ కొండాపురం వెంకటేష్



**యాచారం, మార్చి 14 (ప్రజాజ్యోతి):** యోగాతో మానసిక ప్రశాంతత శారీరక దారుఢ్యం పెంపొందుతుందని యోగా మాస్టర్, ఆర్టీసీ ఉద్యోగి కొండాపురం వెంకటేశం పేర్కొన్నారు. మండల పరిధిలోని నందివనపర్తి బాలుర వసతి గృహంలో గత కొన్ని రోజులగా కొండాపురం వెంకటేశం విద్యార్థులకు ఉచితంగా యోగ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. వెంకటేశం గతంలో ప్రమాదవశాత్తు కాలికి గాయమై ఇబ్బందుల గురికాగా ప్రమాదం నుండి గాయాన్ని యోగా ద్వారా సహజంగా మళ్ళీ అదే స్థితికి తీసుకురాగలిగారని అదే సంకల్పంతో యోగాతో తోటి వారికి మేలు చేయాలని సంకల్పంతో ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు ఉచితంగా యోగ శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. యోగాతో దూరలవాట్లు చెడు వ్యసనాలను అరికట్టవచ్చని యోగా మానసిక ఏకాగ్రతను కల్పిస్తుందని గుర్తు చేశారు. యోగ అనేది చిన్నారులకే కాకుండా అందరికీ అవసరమని యోగాసతో ఎన్నో లాభాలు చేకూరుతాయని ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన కోరారు.

# అతివేగంతో బైకును ఢీ కొట్టిన కారు

## - భార్య మృతి భర్త పరిస్థితి విషమం





**చేవెళ్ల మార్చి 14(ప్రజా జ్యోతి):** అతివేగంతో కారు బైకును ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మండలం పామేనా -అల్లావాడ మధ్య లో రోడ్డు ప్రమాదం చోటుకేసుకుందని అతివేగంతో వచ్చిన కారు బైకు ను ఢీకొట్టడంతో బైకు పై ప్రయాణిస్తున్న షాబాద్ మండలం బొబ్బిలిగామ గ్రామానికి చెందిన భార్యాభర్తలు అవుల మల్లేష్ తండ్రి చిన్నయ్య వయసు 40 మృతి వ్యవసాయం బార్య ఆవుల నవనీత భర్త మల్లేష్ బైక్ పై వెళ్తుండగా మల్లారెడ్డి గూడ గేట్ దాటిన తర్వాత వేగంగా అజాగ్రత్తతో వెనుకనుంచి కారు ఢీకొనడంతో నవనీత తలకు తీవ్ర గాయాలయి చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుడగ మరణించింది. మల్లేష్ కు తీవ్ర గాయాలు కావడంతో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని కార్ డ్రైవర్ మాగిన శివ తండ్రి ఎల్లయ్య పై కేసు నమోదు చేశారు.కారు డ్రైవరు అతివేగంగా ఓవర్ స్పీడ్ వల్లనే బైకును ఢీకొట్టినట్టు స్థానికులు పోలీసులకు తెలియజేశారు.

# దేవాలయ భూ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

## - ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**యాచారం, మార్చి 14 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ ఇతర నాయకులు గురువారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని తన నివాసంలో కలిసి వినతి అందజేశారు. గున్గల్‌లో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం, గ్రామంలో నెలకొన్న దేవాలయ భూముల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యేను వారు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రాధాన్యత వహిస్తున్నామని ఈ క్రమంలో తన దృష్టికి వచ్చిన అన్ని వర్గాల ప్రజల సమస్యలు ప్రభుత్వ సహకారంతో పరిష్కరించడానికి తానెప్పుడూ సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మచ్చ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎంచుకున్న రంగాల్లో విస్తృతంగా రాణించాలి

## - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

## - వివన్ సొసైటీ సహకారంతో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత



**ఇబ్రహీంపట్నం, మార్చి 14 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఎంచుకున్న రంగాల్లో విస్తృతంగా రాణించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంచాలలోని ఆరుట్ల బాలుర జడ్పి హైస్కూల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు వివన్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో మెగావత్ లక్ష్మణ్ నాయక్ అతని కుమారుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో కొంగర విష్ణువర్ధన్ రెడ్డి పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. విద్యార్థులకు పరీక్షల సమయం కీలకమైందని ప్రణాళిక బద్ధంగా చదివి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకునేలా నిరంతరం శ్రమించాలన్నారు. పట్టుదల అంకితభావంతో నిరంతరం శ్రమిస్తేనే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించి ఉపాధ్యాయుల తల్లిదండ్రుల కలల్ని సాకారం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహించే దిశగా సొసైటీ తన సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పటేల్ చెరువు తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెగావత్ జీవిలాల్ నాయక్, సురేష్ నాయక్, కృష్ణ నాయక్, శ్రీకాంత్ నాయక్, అఖిల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కడుపు నొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

**మొయినాబాద్, మార్చి 14 (ప్రజా జ్యోతి):** గత కొంత కాలంగా కడుపునొప్పితో బాద పడుతున్న వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇందుకు సంబంధిచిన వివరాలు ఇలా ఉన్నాయి. కేతి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన అంజలి (37) గృహిణి. ఆమెకు భర్త యాదయ్య, ఒక పాప ఉన్నారు. అయితే ఆమె గత కొంత కాలంగా కడుపునొప్పితో బాద పడుతున్నది. ఈ నెల 12 మధ్యాన్నం ఒంటి గంట సమయంలో ఆమెకు విపరీతమైన కడుపు నొప్పి రావటంతో అది భరించలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఏదో గుర్తు తెలియని పురుగులమందు సేవించింది. ట్రైడెంట్ హాస్పటల్ కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాన్నం 2.30 గంటలకు చనిపోయింది. మృతురాలి అన్నయ్య కంది విజయ్ కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించినప్పుడే మహిళా సాధికారత

## - ఉమెన్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ రోహిణి రెడ్డి ‘

## - ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయడంతోనే సమాజాభివృద్ధి



**ఇబ్రహీంపట్నం, మార్చి 14 (ప్రజాజ్యోతి):** మెగాసిటీ నవకళా వేదిక ఆధ్వర్యంలో నగరంలోని రవీంద్ర భారతిలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్, ప్రొఫెసర్ టి. రోహిణిరెడ్డి ఉమెన్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెగా నవకళా వేదిక ద్వారా ఫీల్డ్ ఆఫ్ అకాడమిక్ అండ్ పాలిటిక్స్ ఉమెన్స్ ఎక్సలెన్సీ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. నేడు మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారని మహిళలు చదువుకుంటేనే ఆ కుటుంభం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి రంగంలో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయడంతోనే సమాజాభివృద్ధి సిద్ధిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్ రావు, అధ్యక్షులు దైవాజ్ఞ శర్మ, అంతర్జాతీయ డయాబెటిస్ నిపుణులు నక్కన శోభాదేవి, హైకోర్టు అడ్వకేట్ డి.ఎల్ పాండు, శ్రీనిధి సెక్యూర్ ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్ సపోర్ట్ మేనేజర్ కంజర్ల ఈశ్వర్ చారి, వివిధ రంగాలకు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నేరలపై అప్రమత్తంగా ఉండండి

## - వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న



**వనపర్తి ప్రతినిధి, మార్చి 14(ప్రజా జ్యోతి):** సైబర్ క్రైమ్ నేరలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కేడిఆర్ నగర్ లో గల అనూస్ హైస్కూల్లో సైబర్ క్రైమ్ నేరాలపైన వనపర్తి పట్టణ ఎస్సై జయన్న విద్యార్థులకు సూచనలు, సలహాలిస్తూ, అవగాహన కల్పించారు. ఈమధ్య కాలంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ క్రైమ్ నేరాల పట్ల విద్యార్థులు తగు జాగ్రత్త మెలగాలని..చిన్నపిల్లలను అపహరించకపోతున్న సంఘటనలు మరియు మోసపూరితమైన మాటలు చెప్పి చిన్నారులపై అగత్యాలు అత్యాచారాలు హత్యలు వంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. వీటి పట్ల పాఠశాలల్లోని విద్యార్థులు చిన్నతనం నుంచే సైబర్ క్రైమ్ నేరాలపైన పూర్తిస్థాయిలో అనుభవం పొంది సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టాలని ఆయన పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలో విద్యాసంస్థలు విస్తరించిపోవడం వల్ల పాఠశాలలతో పాటు..కళాశాలల్లో కూడా వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటున్నారని, ఈ నేపథ్యంలో ఎస్ఐ ప్రతి కళాశాల పాఠశాలల్లో విద్యార్థులను సైబర్ క్రైమ్ నేరాలపై చైతన్యవంతులు చేస్తున్నామని అన్నారు. అంతేగాక తప్పుడు ఆన్లైన్ యాప్ ల పేరుతోన పెట్టుబడి పెట్టించుకుని ఎక్కువ లాభాలు చూపిస్తామని,రకరకాలుగా నమ్మించి ఈ మధ్యకాలంలో విద్యావంతులు విద్యార్థులు యువకులు ప్రతి ఒక్కరు మోసపోతున్నారని ఈ సందర్భంగా ఎస్సై జయన్న అన్నారు. ఎక్కడ ఎలాంటి అనుమానం వచ్చినా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని,పాఠశాలలోని కళాశాలలోని విద్యార్థుల పట్ల ఎవరు అసభ్యంగా ప్రవర్తించిన మోసాలు చేసిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు. పాఠశాల కళాశాల యాజమాన్యాలు కూడా సైబర్ క్రైమ్ నేరలపైన విద్యార్థులకు అప్పుడప్పుడు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చైల్డ్ ఫోర్నోగ్రఫీ చూడటం చట్టరీత్యా నేరం..




**వనపర్తి టౌన్, మార్చి 14, (ప్రజా జ్యోతి):** చైల్డ్ పోర్నోగ్రఫీలో ప్రైవేట్ వీక్షణలాంటిది ఏమీ లేదనీ, చైల్డ్ పోర్నోగ్రఫీ చూసే వారు 24%శ%7 నిఘా నీడలో ఉన్నారనే విషయం మర్చిపోవద్దని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ థామస్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్డిఎస్ కార్యాలయంలో గురువారం చైల్డ్ పోర్నోగ్రఫీ పలు అంశాలపై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ థామస్ మాట్లాడుతూ.. పిల్లల అశ్లీల చిత్రాలను చూడటం నేరం, వీక్షించే వారిని నేరం నుండీ ఎలాంటి చట్టం రక్షించదనీ, ఎవరైనా అలాంటి వీడియోలను చూసిన లేదా వాటిని ప్రైవేట్గా డౌన్లోడ్ చేసిన, వారు కేంద్ర అంతర్జాతీయంగా జిల్లా పోలీసుల పర్యవేక్షణలో ఉన్నారనీ హెచ్చరించారు. చైల్డ్ పోర్నోగ్రఫీ పర్యవేక్షించే ఏజెన్సీలు చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్లోడ్ చేయడం చూడటం నేరం కాదంటూ మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించాలనీ తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరించిందని తెలిపారు. పిల్లల అశ్లీల చిత్రాలను ప్రైవేట్గా డౌన్లోడ్ చేసి చూసే లక్షలాది మందికి ఈ కేసుపై సుప్రీంకోర్టు వైఖరి గట్టి హెచ్చరిక లాంటిదని పేర్కొన్నారు. చైల్డ్ పోర్నోగ్రఫీ వీక్షణపై పోక్సో చట్టం కింద తీవ్రమైన నేరంగా పరిగణించి చట్ట పరమైన శిక్ష పడే అవకాశముందని తెలిపారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారం దేశంలో చైల్డ్ పోర్నోగ్రఫీ కేసుల్లో 2018లో 44 కేసుల నుండి 2022 నాటికి 1171 కేసులకు పెరిగిందనీ ఇది ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల కోసం సమయం కేటాయిస్తూ వారిని ఎప్పటికప్పుడు మంచి చెడూ విషయాలు తెలియజేస్తూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా వారి పర్యవేక్షణలో తమవంతు భాధ్యత ఎంతో అవసరమని సూచించారు. ఈ సమావేశంలో కేఎస్సీఎఫ్ కౌన్సిలర్ కల్పన, ఐఎల్పి ఎస్ఎఫ్ శ్రీలక్ష్మి, ఆర్డీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.